తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 01 సెప్టెంబర్ 2024

పేజీలు : 08







## గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను దిగ్విజయంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 31 (జనం సాక్షి) :**
గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను దిగ్విజయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను ఆయన డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు, ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు చేయాలని, వినాయకుల నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాపులు సిద్ధం చేసుకోవాలని, అవసరమైన రూట్లలో రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని తెలిపారు. వినాయక చవితి నిమజ్జనానికి చెరువుల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఫస్ట్ ఎయిడ్ కిట్లను మెడికల్ ఆఫీసర్, సిబ్బందితో బృందాలను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సాయంత్రం వేళ జరుగుతున్నందున నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు ఇప్పటినుంచే అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా ముందస్తు చర్యలు తీసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తూ ప్రతి చెరువు దగ్గర విద్యుత్ సిబ్బందిని అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ శాఖ అధికారుల సహకారంతో

మిగతా 13లో..



## వర్షాలపై జిల్లా ప్రజలను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్

**నల్లగొండ బ్యూరో,ఆగస్టు 31,(జనంసాక్షి)**
జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైనచోట సహాయ సహకారాలుఅందించాలన్నారు.మరో రెండు రోజులపాటు వర్షాలు కురియనున్న దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మట్టి మిద్దెలు,కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండొద్దనిపేర్కొన్నారు.మున్సిపల్, గ్రామపంచాయతీ

మిగతా 2లో..

## ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లా స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్బీ లలో నందు పని చేస్తున్న మహిళా హెడ్ కానిస్టేబుల్స్ అరుణ దేవి, కవిత, జ్యోతిలకు ఏఎస్ఐలుగా ప్రమోషన్ లభించింది. పోలీస్ కంట్రోల్ రూం నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ గోపాల్ ఏఎస్ఐగా ప్రమోషన్ లభించింది.ప్రమోషన్ పొందిన సిబ్బంది శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఏఎస్ఐ ప్రమోషన్ పత్రాలను సిబ్బందికి అందించి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగోన్నతితో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని, బాధ్యతలకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని అన్నారు.క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని, సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పిలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, ఏఓ మంజు భార్గవి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

- శాంతి సామరస్యాలకు పాటుపడాలి
- మండపాల వద్ద నిబంధనలు పాటించాలి
- డిజె శబ్దాలు వద్దు..భక్తి భావంతో పండుగ జరుపుకోవాలి
- గణేష్ మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) :**
శాంతి, సామరస్యానికి పాటుపడాలని, సోదం భావంతో అందరూ కలిసి మెలిసి ఉత్సవాలను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు.జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన పోలీస్ భద్రత ఉంటుందని, ప్రశాంత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని పిలుపునిచ్చారు. గణేష్ మండపాల

మిగతా 2లో..

## మంత్రి పొంగులేటి సమక్షంలో కోటేష్ జన్మదిన వేడుకలు



**భద్రాచలం, ఆగస్టు 31 (జనం సాక్షి)**
భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ జన్మదిన వేడుకలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని శనివారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , భద్రాచలం పట్టణ కార్యదర్శి కోటేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షులు సరేల్ల నరేష్, బలుసు సతీష్, నవాబు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వానొచ్చే నంటే.. వరదొస్తాదంతే..!




ఎడతెరిపి లేకుండా వానొస్తే.. వరదొస్తది కదా..! ఇందులో.. చెప్పేదేముందని అనుకుంటున్నారా..? కానీ భారీ వర్షాల మాట పక్కన పెడితే.. ఇక్కడ మాత్రం సాధారణ వర్షమొచ్చిన వరద పక్కా వస్తది. అలాగని ఇదేమి నాలా కాదు, కుంట అంతకన్నా కాదు, చదువుల తల్లి సరస్వతి కొలువై ఉండే విద్యాలయం. వినడానికి వింతగా ఉన్న ఇందులో చదువుకునే విద్యార్థులకు, బోధించే ఉపాధ్యాయులకు ఇది సర్వసాధారణంగా మారడంతో కాలం అలా సాగిపోతుంది. ఇంతకీ ఎక్కడో చెప్పలేదు కదూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో శనివారం కురిసిన వర్షానికి పాఠశాల దుస్థితి ఇది. అధికారులు, ప్రజా ప్రతినిధులకు అంతా తెలిసిన పెద్దగా ఉపయోగం లేకపోవడంతో ఇటీవలే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మండల పర్యటనలో భాగంగా వచ్చిన సమయంలో వర్షపు నీటితో నిండిన పాఠశాలను స్థానికులు చూపించారు. నిండుకుండను తలపించే స్కూల్ భాగ్యాన్ని కలెక్టర్ కు కళ్ళకు కట్టినట్టు చూపించిన పరిస్థితిలో మార్పు రాకపోవడంతో చేసేదేమీ లేక వరద నీటి వలయంలో విద్యా బోధన సాగుతుంది.

– జనంసాక్షి చంద్రుగొండ



# రుణమాఫీ అయిన ప్రతీ రైతుకు తిరిగి రుణాలు ఇవ్వాలి

## డిసిసిబి సిఇఓను కోరిన కొత్వాల

పాల్వంచ, ఆగస్టు 31 (జనంసాక్షి) :
రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రుణమాఫీ చేసిన ప్రతి రైతుకు తిరిగి రుణాలు ఇవ్వాలని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శనివారం ఖమ్మంలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఇఓ అబిద్ ఉర్ రెహమాన్‌ను కొత్వాలతో పాటు డిసిఎంఎస్ డైరెక్టర్‌లు కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అసైన్డ్ భూములకు పాస్‌బుక్ లు బ్యాంకు లో ఉంచి, రుణాలు ఇవ్వాలనే డిసిసిబి ఆదేశాలను ఉపసంహరించాలని, రైతుల పాసుబుక్ లేకుండానే రుణ సౌకర్యం కల్పించాలన్నారు. గతంలో పహాణీల ద్వారా రుణాలు తీసుకున్న రైతుల రుణాలను రెన్యువల్ చేయాలన్నారు. ధరణి పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో తనఖా లేకుండానే (ఛార్జ్ క్రియేషన్) మాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జనరల్ మేనేజర్‌లు పద్మావతి, వసంతరావు, డిసిఎంఎస్ డైరెక్టర్‌లు నాగుబండి శ్రీనివాసరావు, జక్కుల లక్ష్మయ్య, తేళ్ళ కోటయ్య, పాల్వంచ సొసైటీ సిఓ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

## రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరుస్తాం

## అభివృద్ధి పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

పాల్వంచ, ఆగస్టు 31 (జనంసాక్షి) :
సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని పలు వార్డ్ లలో రూ.1,83,20,000లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణానికి కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరి కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేదిలేదని అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులను అధికారులతో పాటు ప్రజలు కూడా దృష్టిసారించాలిని కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వివేక్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల్ శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు



నూకల రంగారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, గుండాల నాగరాజు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడన్న నెపంతో భర్తను హత్యచేసిన భార్య, ప్రియుడుని అరెస్టు చేసిన జిల్లా పోలీసులు : కె.శివ రాం రెడ్డి డీఎస్పీ నల్లగొండ

నల్గొండటౌన్, ఆగష్టు 31(జనంసాక్షి)
28.08.2024 రాత్రి 11 గంటల సమయములో హైటెక్ కాలనీలో అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని కోపంతో, పథకము ప్రకారం జరిగిన ఓర్సు వెంకన్న హత్య కేసులో నిందితులు అయిన ఓర్సు వెంకన్న భార్య అయినా మైసమ్మ, ఆమె ప్రియుడు కండే బిక్షంలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. 31.08.2024 ఉదయం 11 గంటలకు నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల హరిత హెూటల్ దగ్గర, తేదీ 28వ తారీఖున ఓర్సు వెంకన్నని హత్య చేసిన నిందితులు ఓర్సు మైసమ్మ మరియు కండె బిక్షం పారి పోతున్నారని నమ్మదగిన సమాచారంతో నల్గొండ డిఎస్పి శివరాం రెడ్డి ఆదేశానుసారం నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి అతని సిబ్బంది కలిసి వారిని పట్టుబడి చేసి పంచుల సమక్షంలో విచారించగా గత కొంత కాలంగా మృతుడి భార్య అయిన మైసమ్మ, నల్గొండ మండలం వెలుగుపల్లి కి చెందిన కండే బిక్షం అనే అతడితో అక్రమ సంబంధం పెట్టుకుని, ఈ విషయం చుట్టుపక్కల వారి ద్వారా వెంకన్నకి తెలిసి అడుగగా భార్య-భర్తల మధ్య గొడవలు జరుగుతున్నవి. 28.08.2024 రోజున రాత్రి సమయంలో మద్యం కోసం ఓర్సు వెంకన్న బయటకు వెళ్లిన సమయంలో కండే బిక్షం మైసమ్మతో సన్నిహితంగా ఉండడం చూసి వెంకన్న పట్టుకుందామనే సరికి బిక్షం పారిపోగా, అక్కడే ఉన్న భార్య మైసమ్మను వెంకన్న కొట్ట బోతుండగా, ముందుగా అనుకున్న విధంగా, తన అక్రమ సంబందానికీ అడ్డు వస్తున్నాడనే కోపంతో, కండే బిక్షం ప్రోత్సాహంతో, బాగా మద్యం మత్తులో ఉన్న ఓర్సు వెంకన్నను, మైసమ్మ రాయి పై బలంగా నెట్టేసి, ఆపై అతని మీద కూర్చుని గొంతు నులిమి హత్య చేసి పారిపోయింది. పోలీసులకు దొరకకుండా నల్గొండ పట్టణం నుండి పారిపోవుటకు ప్రయత్నించు చుండగా పోలీసు వాళ్ళు పట్టుకున్నారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించి త్వరితగతిన నిందితులను పట్టుకున్న నల్లగొండ డీఎస్పీ పర్యవేక్షణలో నల్గొండ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై శంకర్, ఎఎస్ఐ వెంకటనారాయణ, సిబ్బంది శ్రీకాంత్, షకీల్ తదితరులను జిల్లా ఎస్పీ అభినందించారు.




# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు



నిర్వాహకులు నియమ నిబంధనలు పాటించాలని, మండపాల వద్ద డిజెలకు అనుమతి లేదని అన్నారు. ఉత్సవాలు భక్తి భావంతో జరుపుకోవాలని అన్నారు.గణేష్ మండపాలు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయవద్దని, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలకు దారి వదలాలని కోరారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటుకు, విగ్రహాల ఏర్పాటుకు ఆన్ లైన్ ద్వారా అనుమతులు తీసుకోవాలన్నారు.సంబందిత అధికారులు ఆన్ లైన్ అప్లికేషన్ పరిశీలించి అనుమతులు ఇస్తారని తెలిపారు.పోలీసు సూచనలను తెలిపారు.మండపాలు ఏర్పాటు చేసే స్థలం పబ్లిక్ స్థలం అయితే సంబంధిత గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ అనుమతి పత్రం తీసుకోవాలన్నారు. ప్రవేట్ వ్యక్తుల స్థలమైతే స్థలం యొక్క యజమాని అనుమతి పత్రం తీసుకోవాలన్నారు.ఉత్సవాలు ముగిసే వరకు ఉత్సవ కమిటీ సభ్యులు 24 గంటలు మండపాల వద్ద అందుబాటులో ఉండాలన్నారు.భక్తులు వచ్చిపోయే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించొద్దని తెలిపారు.విద్యుత్ శాఖ అనుమతి ఉండాలన్నారు.వివాదాస్పద స్థలాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేయొద్దన్నారు.ఇతరులను రెచ్చగొట్టే విధంగా, వివాదాస్పదంగా మండపాల వద్ద ప్రసంగాలు చేయవద్దని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన అనుమతి అర్జీదారులు, ఉత్సవకమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు.ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు. డిజె లకు, బాణాసంచాకు అనుమతి లేదని, స్పీకర్ ద్వారా నిర్ణీత సమయం రాత్రి 10 గంటల లోపు మాత్రమే సంప్రదాయ సంగీతం ప్రసారం చేయాలన్నారు. ఇతరులకు అవమానించే విధంగా, రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తే చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు.

# వర్షాలపై జిల్లా ప్రజలను అప్రమత్తం చేసిన జిల్లా కలెక్టర్

అధికారులకు తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పించడం జరుగుతుందని చెప్పారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు,మూసి ప్రాజెక్టుల గేట్లు తెరిచినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు,నది పరివాహక ప్రాంతాలలో నీటిలోకి ఎవరు వెళ్లొద్దని, పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దన్నారు.ఈత కొట్టేందుకు యువత నదులు ప్రాజెక్టుల వద్ద నీటిలోకి దిగవద్దు,మత్స్యకారులు చేపలు పట్టేందుకు నీళ్లలోకి వెళ్ళవద్దు.పిల్లలు,పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల కు షార్ట్ సర్క్యూట్ వచ్చేందుకు అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు, పశువులను దూరంగా కోరారు.
విద్యుత్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి,విద్యుత్ అధికారులు ఎక్కడైనా షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉన్న వాటిని గుర్తించి ముందే తొలగించాలని చెప్పారు.వర్షం,గాలుల కారణంగా ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయిన,స్తంభాలు ఒరిగిపోయిన తక్షణమే సరి చేయాలని ఆదేశాలు ఇచ్చారు.మున్సిపల్, గ్రామాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి,ఎక్కడైనా నీరు నిలువ ఉంటే తక్షణమే నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీలు,గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలి.కల్వర్టులు,రోడ్లు పొంగిపొర్లుతున్నట్లయితే వాటిని దాటే సాహసం ఎవరు చేయొద్దని తెలిపారు.ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అలాంటి ప్రదేశాలలో తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.బారికేడ్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.మోటార్ బైకులు వాహన దారులు పొంగి పొర్లి ప్రవహించే కల్వర్టులు,వాగులను దాటే సాహసం చేయవద్దు.వర్షం వల్ల రోడ్లపై చెట్లు విరిగిపడినట్లయితే తక్షణమే తొలగించాలి.నీటిపారుదల,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు వర్షాల కారణంగా చెరువులు,కుంటలు ఎక్కడైనా నిండి తెగిపోయేందుకు ఆస్కారం ఉన్నచోట తక్షణమే వాటిని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.వర్షం వల్ల రైతులు పంటలు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సరైన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు తక్షణ చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి,అవసరమైన మందులు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలి.రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైనచోట సహాయక చర్యలను చేపట్టాలి. జిల్లా,మండల,గ్రామస్థాయి అధికారులు అందరూ జిల్లా యంత్రంగానికి అందుబాటులో ఉండి,సహకరించాలన్నారు.

# ఆర్టీసీ బస్ ఢీ కొని వ్యక్తి మృతి

కారేపల్లి, అగష్టు31(జనంసాక్షి) :





ఆర్టీసీ బస్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం కొమ్ముగూడెం స్టేజీ వద్ద శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెల్పిన వివరాలు ప్రకారం... ఎర్రబోడు కు చెందిన పందుల సోమయ్య(54) కుమారుడు వీరబాబు నేలకొండపల్లి మండలం అప్పలనర్సింహాపురం వ్యవసాయం చేస్తున్నాడు. కుమారుడు మిర్చి తోట వేస్తుండటంతో అక్కడికి పని ముగించుకోని తిరిగి ఖమ్మం నుండి ఆర్టీసీ బస్‌లో వస్తున్నాడు. కొమ్ముగూడెం స్డేజీలో బస్ దిగి ఎర్రబోడు వెళ్ళటానికి రోడ్డు దాటు తున్నాడు. ఈక్రమంలో ఇల్లందు నుండి ఖమ్మం వెళ్తున్న ఆర్టీసీ బస్ ఢీ కొట్టింది. ప్రమాదంతో తలకు తీవ్రగాయాలు కావటంతో అతనిని ఎర్రబోడు మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ ఖమ్మం అసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య వీరమ్మ, కుమారుడు వీరబాబు కుమార్తె వాణిశ్రీ ఉన్నారు. దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు.

# పంచాయతీ కార్యదర్శులు ప్రమత్తంగా ఉండాలి - తహసీల్ధార్

కారేపల్లి, అగష్టు 31 (జనంసాక్షి)



తుఫాన్ దృష్ట్యా గ్రామపంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి తహసీల్ధార్ ఎస్.సంపత్‌కుమార్ కోరారు. శనివారం విలేకరులతో తహసీల్ధార్ మాట్లాడుతూ కార్యదర్శులు స్ధానికంగా ఉండాలని, ఎప్పటి కప్పుడు వర్షపాతం జిల్లా కేంద్రానికి తెల్పాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశించారన్నారు. దానికి అనుగుణంగా కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ పంచాయతీ పరిధిలో ఏమైన నష్టాలు జరిగితే తెలియజేయాలని ఎంపీడీవో సూచించారు. సాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 9542561447 సంప్రదించాలన్నారు.

# కెటిపిఎస్ విస్తరణ జరగాలి

## ఉద్యోగులకు నూతన క్వార్టర్స్‌ను నిర్మించాలి

## బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రా కామేష్ డిమాండ్

పాల్వంచ, ఆగస్టు 31 (జనంసాక్షి) :



కేటీపిఎస్ విస్తరణ జరగాలని తక్షణమే 800 మెగావాట్ల విద్యుత్ సామర్ధ్యం కలిగిన రెండు ప్లాంట్‌లను నిర్మించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ ఎర్రా కామేష్ కోరారు. ఈ మేరకు శనివారం జెన్కో ఛైర్మెన్, డైరెక్టర్ రోనాల్డ్ రోస్ ను హైదరాబాద్ లోని విద్యుత్ సౌధలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా ఉన్న పాల్వంచలో గతంలో ఉన్న పాత ప్లాంట్ ను కూల్చివేయడం, కొత్త ప్రాజెక్టులు లేకపోవడం వంటి కారణాలతో ఆ ప్రాంతం వెనుకబడి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా యాజమాన్యం సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించాలని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందు బాటులో ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. 70 ఏళ్ళ క్రితం నిర్మించిన క్వార్టర్స్ శిధిలావస్థకు చేరుకున్నాయని వాటిలో నివసించడం శ్రేయస్కరం కాదని వివరించారు. కార్మికులు, అధికారుల, కుటుంబాల భద్రత దృష్ట్యా వారికి నూతనంగా క్వార్టర్స్ నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు.



# రైతు రుణాలపై బ్యాంకర్ల తాత్సర్యం - సోసైటీ డైరక్టర్ రామారావు

కారేపల్లి, అగష్టు31(జనంసాక్షి) :

రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాల చెల్లింపులో బ్యాంకర్లు తీవ్ర జాప్యం చేస్తున్నారని కారేపల్లి సోసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కారేపల్లి ఎస్‌బీఐ లో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణాలను త్వరితగతిన మంజూరు చేసేలా బ్యాంకులు తగు చర్యలు తీసుకోక పోవటంతో జాప్యం జరుగుతుందన్నారు. రైతుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకోని బ్యాంకర్లు సిబ్బందిని ఏర్పాటుకు బ్యాంకు ఉన్నతాధికారులు శ్రద్ద పెట్టాలని కోరారు. మండలంలో ప్రతి రెవిన్యూ గ్రామంలో కొందరి రైతుల భూములు పీవోబీ (ప్రొహిబిషన్ ఆర్డర్ బుక్)లో పడటంతో బ్యాంకులు రుణాలు ఇవ్వటం లేదన్నారు. భూములు పీవోబీలో పెట్టటంతో బాధిత రైతులు బ్యాంకులు, తహసీల్ధార్ కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారన్నారు. దానిని జిల్లా కలెక్టర్ పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని చేయాలన్నారు. ఈకార్యక్రమంలో రైతులు ఏజ్జు దాసు తదితరులు పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ ఆస్థులను పరిరక్షిస్తాం: కొత్వాల



పాల్వంచ, ఆగస్టు 31 (జనంసాక్షి) :

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా సహకార మార్కెటింగ్ శాఖకు చెందిన అన్ని ఆస్తులను పరిరక్షిస్తామని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల మధిరలో గల డిసిఎంఎస్ స్థలాన్ని కొంతమంది ఆక్రమించడానికి యత్నించడాన్ని దృష్టిలో పెట్టుకొని శనివారం స్థానిక కార్యాలయంలో అత్యవసర పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మధిర స్థలం ఆక్రమణకు గురికాకుండా పోలీస్ శాఖ పూర్తిగా సహకరించిందని ఇందుకు గాను వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ అభివృద్ధిపై, ఇతర వ్యాపార కార్యకలాపాలపై పాలకవర్గం చర్చించిందని కొత్వా అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్‌లు నాగుబండి శ్రీనివాసరావు, పరుచూరి రవికుమార్, జక్కుల లక్ష్మయ్య, కుంచపు వెంకటేశ్వర్లు, తేళ్ళ కోటయ్య, మారుతీ ఎట్టయ్య, బిజినెస్ మేనేజర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఆర్ చేసి నిండుప్రాణాన్ని కాపాడిన ఆర్ఎంపి

పాల్వంచ, ఆగస్టు 31 (జనంసాక్షి) :



సిపిఆర్‌చేసి ఒకరి నిండు ప్రాణాన్ని ఆర్ఎంపి వైద్యుడు కాపాడటం జరిగింది. మండల పరిధిలోని కిన్నెరసాని గ్రామంలో బొడ్రాయి కార్యక్రమం జరుగుతున్న క్రమంలో గ్రామానికి చెందిన సాంబ అనే వ్యక్తి ఒక్కసారిగా పడిపోయాడు. అక్కడే గల బిందు ప్రథమ చికిత్స కేంద్రం ఆర్ఎంపి వైద్యుడు గుండా శ్రీనివాసరావు గమనించి పడిపోయిన వ్యక్తికి సిపిఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడాడు. కాగా వెంటనే స్పందించి సిపిఆర్ చేసిన ఆర్ఎంపి వైద్యుడిని గ్రామస్థులు అభినందించారు.



# రూ. 3.75 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

భద్రాచలం, ఆగస్టు 31 (జనం సాక్షి):

పట్టణంలోని బ్రిడ్జి పాయింట్ లో ఉన్న చెక్ పోస్ట్ వద్ద ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో రూ. 3.75లక్షల విలువైన 19 కేజీల గంజాయి పట్టుబడింది. శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్రిడ్జి రోడ్ లో ఉన్న ఎక్సైజ్ చెక్పోస్ట్ వద్ద ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఖమ్మం వెళుతున్నఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులో అనుమానాస్పదంగా కనిపించినముంబాయికి చెందిన బాబన్ బాబు పావర్ సూట్ కేస్ ని తనిఖీ చేయగా ఎండు గంజాయి పట్టుబడింది. ఈ గంజాయిని ఒడిస్సా నుండి ముంబాయికి తరలిస్తుండగా ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని గంజాయిని, అతని వద్ద ఉన్న సెల్ ఫోన్ సీజ్ చేసి ఎక్సైజ్ స్టేషన్ కు తరలించినట్లు ఎక్సైజ్ చెక్ పోస్ట్ సిఐ లావణ్య తెలిపారు. నిందితుడు ఈ గంజాయిని ఒడిస్సా లో గుర్తుతెలియని వ్యక్తుల వద్ద నుండి కిలో రూ. 4 వేల చొప్పున కొనుగోలు చేసి తీసుకొని వెళ్ళి ముంబైలో కిలో రూ.25 వేలకు చొప్పున విక్రయిస్తారడని ఎక్సైజ్ చెక్ పోస్ట్ సీఐ వెల్లడించారు.

# పేదల పక్షపాతి పాటి వెంకటి

## నేడు రైతు సంఘం నేత పాటి వెంకటి వర్ధంతి

కారేపల్లి, అగష్టు31(జనంసాక్షి) :



నిరంతరం పేదల సమస్యలపై పోరాడిని పేదల పక్షపాతి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చీమలపాడుకు చెందిన అమరజీవి పాటి వెంకటి అని సీపీఐ(ఎం) కారేపల్లి మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ పాటి వెంకటి 12వ వర్ధంతిని ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చీమలపాడు ప్రాంతంలో పాటి వెంకటి పేదల గొంతుక మారి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. పేదల పక్షపాతిగా రైతు, వ్యవసాయ కూలీ, పోడు సమస్యలపై గళమెత్తి జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పేదలకు జరుగుతున్న అన్యాయాలపై వారి పక్షాన నిలిచిన నేత పాటి వెంకటి అని కొనియాడారు. ఎర్రజెండాయే పేదలకు అండగా నిలుస్తుందని కడవరకు నమ్మిన నికార్సైన నేత పాటి వెంకటి ఆయన స్మరణతో ఆయన నడిచిన మార్గంలో నడుద్దామన్నారు. పాటి వెంకటి వర్ధంతిని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రభాకర్ భౌతికకాయంకు నివాళులర్పించిన మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కట్కూరి శేఖర్‌బాబు

పాల్వంచ, ఆగస్టు 31 (జనంసాక్షి) :

పాల్వంచ పట్టణ పరిధిలోని వెంగళరావు కాలనీకి చెందిన లంజపల్లి ప్రభాకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న పాల్వంచ మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు కట్కూరి శేఖర్ బాబు శనివారం ప్రభాకర్ భౌతికకాయాన్ని సందర్శించి పూల దండ వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం శేఖర్ బాబు మాట్లాడుతూ ప్రభాకర్ పాల్వంచ బస్ స్టాండ్ సెంటర్ లో ఆటోను నడుపుతూ వారి కుటుంబాన్ని పోషించుకుంటున్నారని కాగా ఆయన మరణించడంతో కుటుంబ సభ్యుల జీవన పరిస్థితి బాధాకరంగా ఉందని కావున ప్రభాకర్ సతీమణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం కల్పించాలని అన్నారు.



## ఆగడాలకు పాల్పడితే కేసు నమోదు చేస్తాం

### ఎస్సై షేక్ షాకీర్



కల్లూరు ఆగస్టు 31(జనం సాక్షి) మండలములో మైక్రో ఫైనాన్స్ సిబ్బంది స్వయం సహాయక సంఘాలకు నిరుపేద మహిళలకు రుణాలు ఇచ్చి వసూలు చేయడం విషయంలో ఇబ్బంది పెట్టిన ఆగడాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై షేక్ షాకీర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై షాకీర్ మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో మైక్రో ఫైనాన్స్ సూక్ష్మ రుణాలను స్వయం సహాయక సంఘాలు, మహిళలు 5 గురు సభ్యులు ఒక గ్రూపుగా ఏర్పాటు చేసికొని రుణాలు తీసుకుంటున్నారు. రుణాలు తీసుకున్న సభ్యులలో ఎవరైనా ఒకరు కట్టకపోయినా రాత్రి సమయంలో ఫైనాన్స్ నిర్వాహక సిబ్బంది ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను ఇబ్బందులు పెడుతున్నారన్న విషయం తమదృష్టికి వచ్చిందని అన్నారు. ఎవరికైనా ఇబ్బంది కలిగితే అత్యవసర పరిస్థితులలో 100 కు ఫోన్ చేసిన వెంటనే సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు. మైక్రో ఫైనాన్స్ రుణాలు తీసుకున్న బాధిత మహిళల నుండి 100 కు కొన్ని రోజులుగా ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు. ఆర్.బి.ఐ నిబంధనలుఅనుసరించకుండా రాత్రి సమయాలలో వెళ్లి ఇబ్బందులకు గురి చేసినట్లయితే అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.మైక్రో ఫైనాన్స్ సిబ్బంది వారి యొక్క నిబంధనలు ప్రకారం 6గంటల లోపే రుణబకాయిలు వసూలు చేయాలని కోరారు. మైక్రో ఫైనాన్స్ సిబ్బంది మితిమీరిన ఆగడాలు, దురుసుగా ప్రవర్తించి రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరించినట్లు సమాచారం తమ దృష్టి తీసుకు వచ్చినట్లయితే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు.

## బదిలీ, ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



టేకులపల్లి, ఆగస్టు 31 (జనం సాక్షి):

టేకులపల్లి మండలం బొమ్మనపల్లి కాంప్లెక్ పరిధిలో ప్రమోషన్ పొందిన సుధీర్ఘ కాలం పనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులకు బొమ్మనపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యయులు మంగిలాల్, సెక్రటరీ వి.రమేష్ బాబు, కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 21 సంవత్సరాలు తను చదువు కున్న పాఠాశాలలో పనీ చేసిన వాంకుడోత్ హత్తిరామ్ నాయక్, వెంకయ్య,రాంజీ, ప్రమోషన్ పొందిన సమ్మయ్య,గుగులోత్ చందర్రావు, బదిలీ కాబడిన మహిళా ఉపాధ్యాయులు రామకల,రాధ తదితరులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కంప్లెక్ పరిధిలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు వైద్య శిబిరాలు ఏర్పాటు



టేకులపల్లి, ఆగస్టు 31 (జనం సాక్షి):

మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే, కోయగూడెం ఆశ్రమ పాఠశాలల్లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం వైద్య శిబిరాలు శనివారం నిర్వహించి అవసరమైన పిల్లలకు చికిత్సను అక్కడే అందించి పిల్లలకు ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది. కీటకాల ద్వారా వచ్చే వ్యాధులపై, కలుషితమైన ఆహారం నీటి ద్వారా వచ్చే వ్యాధులపై ,గాలి ద్వారా వచ్చే అంటు వ్యాధుల పై చర్మ సంబంధమైన అంటూ వ్యాధులపై అవగాహన కల్పించి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. వ్యాధులు అవి వ్యాపించే విధానం వ్యాధులు రాకుండా మన జీవనశైలి ఎలా ఉండాలో చిన్నప్పటినుండే అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించడం చిన్న వయసు నుంచే అలవర్చుకోవాలని మిగిలిపోయిన అన్నం ఆహార పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయడం ద్వారా ఈగలు పెరిగే అవకాశం ఉంది కాబట్టి వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేయడం అలవర్చుకోవాలని ముఖ్యంగా ఆహారం తీసుకోవడానికి ముందు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు అత్యంత పరిశుభ్రంగా కడుక్కోవాలని జలుబు,దగ్గు లాంటి వ్యాధులు ఉన్నవాళ్లు మాస్కులు ధరించాలని, అలాగే వదులుగా ఉన్న బట్టలు ధరించాలని తడిగా ఉన్న బట్టలు ధరించకూడదని క్లోరినేషన్ చేసిన నీటిని వాడుకోవడం ద్వారా చర్మవ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని ఆటలాడుకోవడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యం పెంచుకోవచ్చని ఆట లాడుకునేటప్పుడు తగిన రక్షణ చర్యలు కూడా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఆకుకూరలను, కాయ కూరలను 15 నిమిషాలు ఉప్పు నీటిలో నానబెట్టిన తర్వాత పరిశుభ్రంగా కడిగిన తర్వాతనే వంటకు ఉపయోగించాలని వంట వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంజేపీ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రావు, కోయగూడెం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ సింగ్ ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, రేష్మ హెల్త్ సూపర్వైజర్లు కౌసల్య సింగ్ పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు వెంకటరమణ, రమాకుమారి, సులోచన,చంద్రకళ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైజికే మూర్తి సేవలు అమోఘం..

### డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ సామినేని సత్యనారాయణ

చింతకాని ఆగస్టు 31 (జనంసాక్షి)

ప్రభుత్వ విద్య మరియు శిక్షణ సంస్థ నందు గత 15 సంవత్సరాలుగా ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేస్తూ ఈరోజు ఉద్యోగ విరమణ పొందిన ఎంద్రపల్లి గోపాలకృష్ణమూర్తి సేవలు అమోఘమని డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ సామినేని సత్యనారాయణ గారు అన్నారు ఖమ్మం డైట్ కాలేజ్ నందు ఉద్యోగ విరమణ పొందిన వై జి కే మూర్తి సేవలను కొనియాడుతూ వారు కాలేజీలో పనిచేస్తూనే అనేక పుస్తకాలను రాసి ఎన్నో రకాల మ్యాడ్యూల్స్ ను తయారు చేశారని అన్నారు ఎంతోమంది ఉపాధ్యాయులకు శిక్షకులుగా రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా పనిచేశారని అన్నారు ఎంతోమంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా మారడానికి వారి శిక్షణ ఎంతో తోడ్పాటు అందించిందని అన్నారు అనంతరం బోధన మరియు బోధ నేతర సిబ్బంది ఘనంగా శాలువాలతో సత్కరించి మెమొంటోను అందించారు ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ బాలమురళి పద్మ సత్యనారాయణ శ్రీనివాసరాజు బోధనేతర సిబ్బంది ఎర్రమల్ల శ్రీనివాసరావు, బి నగేష్, కెవి మాధవరావు, నవీన్, సందీప్ రామ కృష్ణారెడ్డి, సుధీర్, అలివేలు, సత్యం, రవి, ముత్తయ్య ప్రభాకర్ రెడ్డి, సూపర్డెంట్ ఎస్ ప్రసాద్, రాజారావు సైదులు తదితరులు పాల్గొన్నారు



## త్రాగునీటి పైపు లైనుకు మరమ్మతులు..

బూర్గంపహాడ్ ఆగస్టు 31 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గుంప హార్డ్ మండలం సారపాక ఐటీసీ ఈస్ట్ గేట్ సమీపంలో లారీలు నిలిపి ఉంచడం వల్ల ప్రధాన తాగునీటి పైపులైను లీకై మంచినీటి సరఫరాకు ఇబ్బంది ఏర్పడటంతో పైపులైన్లకు మరమ్మతులు చేశారు. పంచాయతీ ఈవో కంది మహేష్ పంచాయతీ సిబ్బందితో పైపులైన్లు లీక్ అవుతున్న ప్రదేశానికి వెళ్లి శనివారం పైపు లైనుకు మరమ్మతులు మధ్యాహ్నం సమయానికి పనులు పూర్తి చేయించారు. దీంతో ఆ ప్రాంతంలో మంచినీటి సరఫరాకు ఇబ్బంది తొలగినట్లయింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధీరజ్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



కల్లూరు ఆగస్టు 31(జనం సాక్షి) కల్లూరు మండల పరిధిలోని పేరవంచ గ్రామానికి చెందిన టీజీ జెన్కో చీఫ్ ఇంజనీర్ పప్పుల రత్నాకర్ కుమారుడు పప్పుల ధీరజ్ ( 30) ఆకస్మికంగా మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా సమాచారం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్, శనివారం పేరువంచ గ్రామం చేరుకొని ధీరజ్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. తండ్రి పప్పుల రత్నాకర్ ను కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. అదేవిధంగా కల్లూరు మండల పరిషత్ మాజీ ఎంపీపీ బీ రవెల్లి రఘు, పలువురు శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు పప్పుల ధీరజ్ భౌతికాయాన్ని సందర్శించి పూలమాలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, కోనూరు పుల్లయ్య, పరిమి భరత్, జొనబోయిన గోపాలరావు, కేసర శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఐటిసి చేపట్టిన నిర్మాణ పనుల పరిశీలన



బూర్గంపహాడ్ ఆగష్టు 31 (జనంసాక్షి) :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక, పాత సారపాక, గాంధీనగర్, రాజీవ్నగర్, విజయనగర్, భాస్కరనగర్ ప్రాంతాల్లో ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో నిర్మాణం చేపట్టనున్న అభివృద్ధి పనులను ఐటీసీ పీఎస్పీడీ అడ్మిన్ మేనేజర్ చెంగల్రావు, పంచాయతీ ఈవో కంది మహేష్ లు కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం పరిశీలించారు. సీఎస్ఆర్ నిధులతో చేపట్టే సైడ్ డ్రైన్ పనులు పరిశీలించి ప్రజలకు అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన పనులను నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని కాలనీ వాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మైనార్టీ సెల్ చైర్మన్ మహమూద్ ఖాన్, జిల్లా నాయకులు చల్లా వెంకటనారాయణ, మాజీ మండల అధ్యక్షుడు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, మండల నాయకులు గుంటక శేషిరెడ్డి, సీపీఐ నాయకులు పేరాల శ్రీనివాసరావు, ఆయా కాలనీల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి ప్రభుత్వ వైద్య శాల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం



**పెనుబల్లి , ఆగస్ట్ 31 (జనంసాక్షి) :**
పెనుబల్లి ప్రభుత్వవైద్య శాలలో ఎన్నో ఏళ్లుగా తిష్ట వేసి కూర్చున్న పలు సమస్యలను పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారిని కోరిన ప్రజాసంఘాల నాయకులు, ఖమ్మం మెడికల్ సూపరిండెంట్ ఆఫ్ హాస్పటల్ సర్వీసెస్ డాక్టర్ రాజశేఖర్ శనివారం పెనుబల్లి ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా పలు సమస్యలు పై పెనుబల్లి మండల ప్రజాసంఘాల నాయకులు వినతి పత్రం అందచేశారు,వైద్య శాల అభివృద్ధి సలహా మండలిని క్రమం తప్పకుండా సమావేశపరచాలని, వైద్య సేవలపై ఆసక్తి ఉన్న సభ్యులను నియమించాలని, వారానికి ఒకటి రెండు రోజులు శస్త్ర చికిత్సలు జరిగే విధంగా ఏర్పాటు చేయాలని, ఇక్కడ పని చేసి బదిలీ పై వెళ్లిన వైద్యులు ప్రస్తుతం కల్లూరు లో పనిచేస్తున్న డాక్టర్ రమేష్ ని వారానికి రెండుసార్లు పెనుబల్లి వైద్యశాలకు డిప్టేషన్ పై పంపాలని,కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే విధంగా గర్భిణీలకు భరోసా ఇవ్వాలని,బ్లడ్ బ్యాంక్, నవజాత శిశువులకు అవసర మయ్యే ఇంక్యుబేటర్ సౌకర్యం కల్పించాలని,దంత, ఎముకలు వైద్యులు ఉన్నప్పటికీ, ఆ విభాగపు శస్త్ర చికిత్స పరికరాలు లేవని, అవి కల్పించాలని, చిన్నపిల్లలవైద్య నిపుణులు కావాలని, రక్త పరీక్ష కేంద్రాన్ని అభివృద్ధి పరచాలని, సిబిపి, ఈసీజీ మిషన్ ఏర్పాటు చేయాలని, 108వాహన సౌకర్యాన్ని కల్పించాలని ,వైద్య శాల పరిసర ప్రాంతాన్ని శుభ్రం చెయాలనీ తదితర సమస్యలతొ వినతి పత్రంసమర్పించారు,వినతి పత్రం సమర్పించిన వారిలో పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాటినేని శ్రీనివాసరావు, సి పి ఎం జిల్లా నాయకులు చలమాల విఠల్ రావు, సి పి ఎం పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు, బి సి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పంతంగి వెంకటేశరావు, నాయకపోడు సంఘం మండల నాయకులు రాజిని రాంబాబు తదితరులు ఉన్నారు.

# మార్క్సిజం ఓ శాస్త్రీయ సిద్ధాంతం

- కాలంతో పాటు మార్క్సిజం పయనం
- కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలి..
- సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా రెండో విడత రాజకీయ శిక్షణా తరగతుల్లో
- పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, (జనంసాక్షి) :
మార్క్సిజం ఓ శాస్త్రీయ సిద్ధాంతమని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలని సూచించారు. ఖమ్మం సుందరయ్య భవనంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన పార్టీ రెండో విడత రాజకీయ శిక్షణ తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. మానవ సమాజం ఉన్నంత కాలం మార్క్సిజం ఉంటుందని అన్నారు. మార్క్సిస్టులు ప్రజా సమస్యలను విశ్లేషించడంతో పాటు దాని కారణాలను పరిష్కార మార్గాన్ని చూపాలని పేర్కొన్నారు. కాలంతో పాటు ప్రయాణించేది మార్క్సిస్టులు అని స్పష్టం చేశారు. మార్క్సిజం శాస్త్రి సిద్ధాంతమని, కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలన్నారు. కాలానుగుణంగా చోటు చేసుకునే మార్పులను మార్క్సిస్టులు అర్థం చేసుకొని, పాలక ప్రభుత్వాల రాజకీయ వ్యూహాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మార్క్సిజం ఓ దిక్సూచిలా పనిచేయాలన్నారు. మతోన్మాదానికి విరుగుడు మార్క్సిజం మాత్రమేనని పేర్కొన్నారు. తొలి రోజు శిక్షణా తరగతుల్లో భాగంగా సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేశ్ ' గతి తార్కిక భౌతిక వాదం'పై బోధించారు. మధ్యాహ్నం పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య ' కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర' ఆవశ్యకతను వివరించారు.

**శౌర్యయాత్ర కరపత్రం ఆవిష్కరణ**

శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర కమిటీ రూపొందించిన శౌర్య యాత్ర కరపత్రాన్ని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గం, జిల్లా కమిటీ ఆవిష్కరించింది. సెప్టెంబరు ఒకటి నుంచి 17 వరకు వీరులు నడిచిన దారుల్లో... నిర్వహించే శౌర్య యాత్రను విజయవంతం చేయాల్సిందిగా నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వీర తెలంగాణ సాయుధ పోరాట బాట... వీధి వీధిలో మెరిసే నెత్తుటి పూదోటగా కళారూపాలతో ఈ యాత్ర కొనసాగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బండి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



## అడ్వకేట్ రామనరసింహారావు ను పరామర్శించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు ఆగస్టు 31(జనం సాక్షి)..
కల్లూరు పట్టణానికి చెందిన న్యాయవాది పెద్ద బోయిన రామ నరసింహారావు థైరాయిడ్ కు సంబంధించి న అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఇటీవల హైదరాబాదులో నీ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించుకుని వైద్య సేవలు అనంతరం స్వగ్రామం కల్లూరు చేరుకొని విశ్రాంతి తీసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా సమాచారం తెలుసుకున్న సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి శనివారం రామనరసింహారావు స్వగృహానికి చేరుకొని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా దేవి, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, యువజన కాంగ్రెస్ నాయకులు ఆళ్లకుంట నరసింహా రావు, యాస శ్రీకాం త్, సిహెచ్ నరేష్, పొన్నూరు వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, సుబ్బారావు, తురాబ్ అలీ , తిరుపతి రావ్, ఈసుబు,అడ్వకేట్ పెద్ద బోయిన రామ నరసింహారావు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజ్ఞా వికాస్ ప్రతిభా పరీక్షలో శ్రీ ఆదర్శ విద్యార్థి ప్రతిభ



చింతకాని ఆగస్టు 31 (జనం సాక్షి)
నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్లో త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి అనుబంధ ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో పదో తరగతి చదువుతున్న జక్కుల నవనీత్ ప్రథమ బహుమతి సాధించాడు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో పాఠశాల విద్యార్థులలో సృజనాత్మకతను వెలుగు తీయడం కోసం వ్యాసరచన, చిత్రలేఖనం, పోటీలు ఇటీవల నిర్వహించినారు. ప్రతి జిల్లా నుండి ఆయా విభాగాల్లో ప్రథమా తృతీయ బహుమతులు సాధించిన ఆరుగురు విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసినారు. ఖమ్మం జిల్లా నుండి వ్యాసరచన విభాగములో శ్రీ ఆదర్శ విద్యాలయం నాగులవంచ విద్యార్థి జక్కుల నవనీత్ ప్రథమ స్థానం సాధించిచాడు. జిల్లాస్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులకు సెప్టెంబర్ 2న హైదరాబాద్ ముచ్చింతాల్లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించబడతాయి. అదే రోజు జక్కుల నవనీత్ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా రూ.6 వేలు నగదు పురస్కారం, ప్రశంసా పత్రాన్ని అందుకోనున్నాడు .ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థి నవనీత్ ను పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ , ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

*చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ నాగుల్ మీరా*



చింతకాని ఆగస్టు 31 (జనంసాక్షి)
చింతకాని మండల పరిధిలోని గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చింతకాని ఎస్ఐ షేక్ నాగుల్ మీరా ఓ ప్రకటనలో తెలియజేశారు. విగ్రహ ఏర్పాటు రోజు నుండి నిమజ్జనం వరకు పూర్తి బాధ్యత కమిటీదే ఉంటుందని, ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు ఆన్లైన్లో దరఖాస్తు చేసి పోలీస్ శాఖ వారిని సంప్రదించి అనుమతులు తీసుకోవాలని, కమిటీ సభ్యుల పేర్లు వివరాలు పోలీస్ స్టేషన్లో అందించాలని, ప్రధాన కూడళ్లలో రోడ్లను మూసివేసే విధంగా మండపాలను ఏర్పాటు చేయరాదని, మద్యం సేవించి మండపాల వద్ద న్యూసెన్స్ చేయరాదని, డీజేలకు, లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. మండపాల వద్ద ప్రమాద నియంత్రణ ముందస్తు జాగ్రత్తలతో పాటు విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరిని ఆయన అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి ఉత్సవాలు నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ నాగుల్ మీరా హెచ్చరించారు.

## దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హరినాధబాబు, భద్రకాళి



ఖమ్మం రూరల్, ఆగష్టు 31 (జనం సాక్షి )
ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన బైరు హరినాధబాబు, డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి శనివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి వారిద్దరిని అభినందించారు. హరినాధబాబుకి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

## మిషన్ భగీరద కార్మికుల 5 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి




భద్రాచలం ఆగస్టు 31 (జనం సాక్షి):
మిషన్ భగీరథ మంచినీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న భద్రాచలం కార్మికులకు రావాల్సిన 5 నెలల వేతన బకాయిలు, దుమ్ముగూడెం మండలం కార్మికులకు రావాల్సిన నాలుగు నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు . శనివారం సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూనెలల తరబడి వేతనాలు రాకుండా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .అధికారులకు కాంట్రాక్టర్ కు అనేకసార్లు కార్మికులు వారి గోడు వెళ్ళబోసుకున్నప్పటికీ స్పందన కరువైందని పేర్కొన్నారు. ఎండ ,వాన చలి అనే తేడా లేకుండా మంచినీళ్లు సరఫరా చేస్తూ పైప్ లైన్ లో ఎక్కడ ఏ ఆటంకం ఏర్పడిన రిపేర్లు చేస్తూ ప్రజలకు త్రాగునీరు అందిస్తున్న మిషన్ భగీరథ కార్మికుల పట్ల ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని వారన్నారు. మిషన్ భగీరథ కార్మికులు నిర్వహించే విధుల బహిష్కరణ సమ్మె పోరాటానికి సిఐటియు నాయకత్వం వహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ నాయకులు ఎం నాగరాజు, గడ్డం స్వామి ,బండారు శరత్ బాబు, అప్పారి రాము. తదితరులు పాల్గొన్నారు.




## మానవత్వం చాటుకున్న ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా

**20 ఏళ్లుగా సలీంకు సపర్యాలు చేస్తున్న తల్లి ఫరీదా**

**దీనగాతపై పత్రికల్లో కథనాన్ని చూసి స్పందించిన గౌస్ పాషా**

**ఇద్దంపల్లి సలీం కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు**

**అచేతన స్థితిలో సలీం అన్నీ తానై సాకుతున్న తల్లి**

**హృదయ విదారక సంఘటన కుటుంబానికి బాసటగా నిలవాలని సహాయం అందించిన సయ్యద్ గౌస్ పాషా**

దేవరకొండ ఆగష్టు 31(జనం సాక్షి)
దేవరకొండ మండలం ఇదంపల్లి గ్రామానికి చెందిన మహబూబ్అలీ ఫరీదాల కుమారు సలీం కాళ్లు చేతులు వంకర పోయి 20 ఏళ్లుగా తల్లి సపర్యాలు చేస్తూపోషిస్తుంది. పత్రికల్లో వచ్చిన వార్తను చూసిన ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా శనివారం సలీం కుటుంబానికి 25 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో బిక్షమయ్య అంజన్ జున్ని ఇద్దయ్య అలీ ముద్దీన్, ఆల్సాఫ్, ఆరిఫ్, యాదమ్మ, శ్రీను, బొజ్జ, తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన గండూరి కృపాకర్

**చిన్నారి శస్త్రచికిత్స కోసం దాతలు సహకరించాలని విజ్ఞప్తి**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
గత 30 ఏళ్ల నుండి జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్, మెయిన్ రోడ్, అలంకార్ రోడ్డులో చాయ్ హోటల్ నడుపుతున్న జెల్ల వెంకన్న మనవరాలు నాలుగున్నర నెలల చిన్నారి ఆయుశ్రీ తలకు శస్త్ర చికిత్స చేయాల్సి రావడంతో ఆ కుటుంబం విద్యానగర్ లో ప్రముఖ నాయకులు గండూరి కృపాకర్ ను ఆర్థిక సహాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో తనవంతుగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అందజేశారు. ఈ సందర్భంగా గండూరి కృపాకర్ మాట్లాడుతూ చిన్నారి శస్త్ర చికిత్సకు డబ్బులు ఎక్కువగా అవసరం ఉంది కాబట్టి దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సహాయం పొందిన కుటుంబ సభ్యులు ఆయనకు ధన్యవాదాలు చెప్పారు. పలువురు గండూరి కృపాకర్ కు అభినందనలు తెలిపారు.

## ఘనంగా బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు..

కోదాడ,ఆగస్టు 31(జనం సాక్షి):
కోదాడ పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ జన్మదిన వేడుకలను ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి ఇదిత సభ్యులు ఇమ్రాన్ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా మీకు సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్ యూత్ సభ్యులు గుండు రాహుల్, ప్రవీణ్, వంశీ ,భాను, గని, శీను ,సందీప్, సన్నీ, నాని, నీలిష్, నాగి, శివ పాల్గొన్నారు.



### ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎస్సై పెరిక రవీందర్



పెన్ పహాడ్ ఆగస్ట్ 31 (జనంసాక్షి) : మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముంపు ప్రాంతాలను గమనించుకోవాలని ఎస్సై పెరిక రవీందర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడాతూ, ఏ సమయంలో అయినా ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా వాహనదారులు వేగాన్ని తగ్గించుకొని, అత్యవసరం అయితేనే బయటికి వెళ్లాలని సూచించారు, వర్షం పూర్తిగా తగ్గిపోయే వరకు ఎవరు కూడా విద్యుత్తు స్తంభాలను తాగొద్దని సూచించారు, ప్రమాదాలకు లోనైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు, భారీ వర్షం కారణంగా గ్రామాల్లోని చెరువులు కుంటలు నిండుకుండలను తలపిస్తున్నాయని ఎవరు కూడా వాటి వైపు వెళ్లవద్దని తెలిపారు, అదేవిధంగా నిరంతరం పోలీస్ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటుందని, గ్రామాలలో పాత ఇల్లు,గోడలు కూలి ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంటదని, వాటివద్దకు వెళ్లకుండా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనేక ప్రాంతాలలో శుక్రవారం నుంచి వాతావరణం ఒక్కసారిగా చల్లబడి, పలు చోట్ల చినుకులు పడుతున్నాయని తెలంగాణలో పలు జిల్లాలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి, రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించిందని నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తాయని, దీంతో తుఫాన్ ప్రభావం వల్ల వర్షంకురుస్తుందని మండలంలో అధిక వర్షపాతం నమోదవుతుందని, ఈదురు గాలులు వీస్తాయని కూడా ఐఎండీ అలర్ట్ జారీ చేసిందని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన భోజనం అందించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 31 (జనంసాక్షి) : అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి పీడీ కృష్ణవేణి అన్నారు. శనివారం భువనగిరి పట్టణంలోనిహనుమాన్ వాడ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్యామ్ మ్యామ్ పిల్లల కు సూపర్వైజర్ ఫీడింగ్ ఇవ్వాలని కోరారు. ఫుడ్డు సెక్యూరిటీ గురించి, అంగన్వాడి కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలు సిలబస్ ప్రకారము జరగాలన్నారు. అంగన్వాడి కేంద్రాలు శుభ్రంగా ఉంచుకోవాలి తెలిపారు. ఈ సమావేశంలో అర్బన్ వన్ సెక్టార్ సూపర్వైజర్ లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## వర్షాకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సీఐ ధనుంజయ



కొండమల్లేపల్లి, ఆగస్టు 31 ( జనంసాక్షి ) : ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తున్నందున ఇంకా మూడు రోజులపాటు భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నందున వర్షాకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ ధనుంజయ తెలిపారు కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణ సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. ముఖ్యంగా వాహనదారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని అన్నారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్ ముట్టుకోకుండా, అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో చిన్నపిల్లలు, వృద్ధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రయాణ సమయంలో రోడ్లు, వంతెనలు తెగిపోయిన రాకపోకలకు ఆటంకాలు ఎదురైతే పోలీస్ అధికారులకు తెలపాలని కోరారు. చెరువులు, వాగులు, కుంటలు, నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదన్నారు.పాత పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని, బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలు 100 కాల్ చేస్తే ప్రత్యేక సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆత్మీయ గురువుకు మరపురాని సన్మానం

**ఈ ప్రపంచంలో గురువే సమస్తం విద్యాబుద్ధులు నేర్పి**

**మన ఎదుగుదలకు తోడ్పడే గురువులకు మనం ఎంత ఇచ్చినా రుణం తీర్చుకోలేం**



మర్రిగూడ, ఆగస్టు 31, ( జనంసాక్షి) మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి ప్రాథమిక పాఠశాలకు 2002 నా ఉపాధ్యాయురాలుగా విచ్చేసి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి 8 సంవత్సరాలు గా గ్రామ ప్రజలతో విద్యార్థులతో మమేకమై విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రత్యేక చొరవ చూపించి విద్యార్థుల హృదయాలను గెలిచి బదిలీపై వెళ్లి ఈరోజు అనుకోకుండా తమ్మడపల్లి గ్రామానికి తన బంధువుల ఇంటిలో జరిగే శుభకార్యానికి విచ్చేసిన విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు శ్రీమతి శ్రీరేఖ మేడమ్ ని కలిసి గురువు చెప్పిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ శ్రీ రేఖను ఆత్మీయంగా పలకరించి అనంతరం చిరు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు కలిసినందుకు ఉపాధ్యాయురాలు శ్రీరేఖ సంతోషంగా విద్యార్థుల యోక్షమాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ఉపాధ్యాయులు ఉమా శంకర్ రావు, శ్రీలత, కొట్టం శ్రీనివాస్ , పూర్వ విద్యార్థుల చెల్లం నర్సింగరావు శివ అనిల్ కొట్టం సరిత హుస్సేన్ రమేష్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సముద్రాల నరహరి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం

### వైద్య ఆరోగ్యశాఖ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది..

దేవరకొండ, ఆగష్టు 31(జనంసాక్షి)
వైద్య ఆరోగ్యశాఖ వృత్తి ఎంతో పవిత్రమైందని, ప్రతి ఒక్కరికి సహకరించడంలో వైద్య ఆరోగ్యశాఖ వృత్తి మరువలేనిదని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వాసవి కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, నీల పాండరయ్య అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ సాయి పి పి ఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన డిప్యూటీ డీఎంహెచ్వో సముద్రాల నరహరి- రాజేశ్వరిల ఉద్యోగ పదవీ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సముద్రాల నరహరి రాజేశ్వరిలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖ లో అంకితభావంతో పనిచేస్తూ, ఉన్నత అధికారుల మన్ననలు పొంది, ఉత్తమ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా జిల్లా స్థాయి అవార్డు పొందారని గుర్తు చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో అత్యుత్తమైన సేవలు అందించి సమాజానికి బాధ్యత ఊహించే వారని అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో సముద్రాల నరహరి సేవలు మరువ లేనివని,తనను ఆదర్శంగా తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో కేస రవి,గీతావాణి మాట్లాడుతూ ఉద్యోగ సమయంలో తోటి తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలిగే వారని, క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారిని




అన్నారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. అనంతరం సముద్రాల నరహరి రాజేశ్వరిలను గజమాలతో పూలమాలలతో, శాలువులతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వాసవి కళ్యాణ మండపం గౌరవ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, నీల పాండవయ్యా, అధ్యక్షులు చిదేళ్ల వెంకటేశ్వర్లు, కళ్యాణ మండపం అధ్యక్షులు వాస వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ఓ కేసర్ రవి, గీతా వాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హరిలాల్,జమాలుద్దీన్, హవీల్ కుమార్, గోపాల్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెరిపి లేని వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

**ప్రజలు నీటితో ఎలాంటి సాహసం చేయకూడదు..**

**ప్రజలు,రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ కింద, కరెంటు తీగల కింద, నివసించరాదు ..**

**పశువులను చెట్ల కింద, కరెంటు పోల్స్ కింద కట్టి వేయకూడదు..**

**వాగులు , వర్రెలు, ఎక్కువ గా ప్రవహించే సమయంలో వాగులు దాటకూడదు..**

**దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు**



దేవరకొండ,ఆగష్టు 31(జనం సాక్షి)
నల్లగొండ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,దేవరకొండ డివిజన్ స్థాయిలోని అన్నీ మండలముల రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైనచోట సహాయ సహకారాలు అందించాలని ఆర్డీవో శ్రీరాములు సూచించారు.మరో రెండు రోజులపాటు వర్షాలు కురియనున్న దృష్ట్యా దేవరకొండ డివిజన్ పరిదిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మట్టి మిద్దెలు, కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇండ్లలో ఎవరు నివాసం ఉండకూడదని,డివిజన్ పరిధిలోని మున్సిపల్ మరియు మండల స్థాయి అధికారులకు సమాచారం తెలియజేస్తే అవసరమైతే తక్షణమే వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు.అక్కంపల్లి, నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతాల వారు నీటిలోకి ఎవరు వెళ్లొద్దని, పశువులను సైతం నీటిలోకి తీసుకెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు.ఈత కొట్టేందుకు యువత ప్రాజెక్టుల వద్ద నీటిలోకి వెళ్ళవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు నీళ్లలోకి వెళ్ళవద్దని అన్నారు.పిల్లలు, పెద్దలు నీటి ప్రాంతాల వద్ద సెల్ఫీలు దిగేవారు అప్రమత్తంగా ఉండాలని కోరారు.వర్షం కారణంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల కు షార్ట్ సర్క్యూట్ వచ్చేందుకు అవకాశం ఉన్నందున వాటికి దగ్గరగా మనుషులు, పశువులు వెళ్లొద్దని పేర్కొన్నారు.దేవరకొండ డివిజన్ పరిధిలోని విద్యుత్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొనుటకు సూచనలు జారీ చేశారని అన్నారు.
విద్యుత్ అధికారులు ఎక్కడైనా షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉన్న వాటిని గుర్తించి ముందే తొలగించాలని కోరారు. వర్షం, గాలుల కారణంగా ఎక్కడైనా విద్యుత్ వైర్లు తెగిపోయిన, స్తంభాలు ఒరిగిపోయిన తక్షణమే సరి చేయాలని,మున్సిపల్ ప్రాంతాలు, గ్రామాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.మున్సిపాలిటీలు, గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని,కల్వర్టులు, రోడ్లు పొంగిపొర్లుతున్నట్లయితే వాటిని దాటే సాహసం ఎవరు చేయొద్దని అన్నారు.వర్షాల కారణంగా సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు తక్షణ చికిత్స అందించేందుకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని,అవసరమైన మందులు, మెడికల్ కిట్లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు.రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైనచోట సహాయక చర్యలను చేపట్టాలని కోరారు.డివిజన్ పరిధిలోని మండల, గ్రామస్థాయి అధికారులు అందరూ జిల్లా యంత్రంగానికి అందుబాటులో ఉండి,దేవరకొండ డివిజన్ పరిధిలోని ప్రజలకు ఏమైనా అత్యవసర సహాయం అవసరం వున్నచో సహాయక చర్యలను చేపట్టుటకు గాను రెవెన్యూ డివిజన్ కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి (24) గంటలు అందుబాటులో ఉంచామని అన్నారు.వాగులు ఉప్పొంగి ,చెరువు కట్టలు తెగి, మరియు చెట్లు పడిపోయిన,కరెంటు స్తంభాలు కూలిపోయిన, శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోయిన, వెంటనే పోలీసువారికి మరియు అందుబాటులో ఉన్న సంబంధిత అధికారులకు తెలియపరచవలనని అన్నారు.సంప్రదించవల్సిన వివరములు. కొండ మనోహర్ ఉదయం 6.00 గం., నుండి సాయంత్రం 6.00 గం., వరకు సెల్ నెం. 63045 41226, మొహమ్మద్ జావిద్ సాయంత్రం 6.00 గం., నుండి ఉదయం 6.00 గం.వరకు సెల్ నెం. 9542547270 సంప్రదించవచ్చని అన్నారు.



# రక్తదానం ప్రాణదానంతో సమానం

## -డీఈఓ అశోక్

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
డిటిఎఫ్ ఉపాధ్యాయులు పాఠశాలలో వృత్తినిబద్ధతో పనిచేస్తూనే సామాజిక సేవాకార్యక్రమాల్లో భాగంగా రక్త దానం నిర్వహించడం గొప్ప విషయమని డీఈఓ కె.అశోక్ అన్నారు.డెంగీ జ్వర పీడితుల సహాయార్థం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని ఆయన మెడికల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ భట్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. డిటిఎఫ్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినందించారు. మెడికల్ సూపరింటెండెంట్ శ్రీకాంత్ భట్ మాట్లాడుతూ రక్తదానంపై సమాజంలో అనేక అపోహలు ఉన్నాయని, ఆ అపోహలను తొలగించి రక్తదానానికి సమాజం ముందుకు వచ్చేలా చేయడం ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందని అన్నారు.దాదాపు 30మంది ఉపాధ్యాయులు రక్తదాన శిబిరానికి రావడం గొప్ప విషయమన్నారు.ఎంఈ ఓ ఎన్. రవి మాట్లాడుతూ డిటిఎఫ్ సామాజిక బాధ్యత ను ఈ విధంగా నెరవేర్చిందుకు జిల్లా శాఖను అభినందిస్తున్నట్లు తెలిపారు.డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య మాట్లాడుతూ అదనపు కలెక్టర్ బిఎస్.లత సూచన మేరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని,ఇక ముందు కూడా ప్రతి సంవత్సరం కొనసాగించడానికి కృషి చేస్తామని అన్నారు. శిబిరం ఏర్పాటులో సహకరించిన మెడికల్ ఆఫీసర్ రాకేష్,ఆర్ఎంఓ ప్రశాంతి, సంధ్యకు ధన్యవాదాలు తెలిపారు.ఈ శిబిరానికి అతిథులు డాక్టర్ రంగారెడ్డి, సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్, న్యాయవాది లింగంపల్లి భద్రయ్య, చామకూరి నర్సయ్య హాజరయ్యారు. రక్త దాన శిబిరంలో ఎలక్ట్రికల్ ఏఈ రావులకొల్లు శ్రీనివాస్, సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బివి రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.దశరథ రామారావు,కె.యోగానంద్, చకిలం కవిత, జిల్లా ఉపాధ్యక్షులు జి.ఆనందభాస్కర్, జె.రమణ, జిల్లా కార్యదర్శులు జి.వెంకటేశ్వర్లు, బి.క్రాంతికుమార్, సిహెచ్.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నిధులు విడుదల చేయకుండా సమీక్ష సమావేశాలా

**ఆర్బాటకు హామీల లో కాంగ్రెస్ మొదటి స్థానం**

**తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్ లు కాలువలను నిర్లక్ష్యం చేశాయి**

**ప్రజా పోరాటాల నిర్వహిస్తాం**

**8, 9 తేదీలలో అడ్డగూడూరు నుంచి మోటార్ సైకిల్ యాత్ర**

**సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు మహా ధర్నా**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

భువనగిరి ప్రతినిధి ఆగస్టు 31 (జనం సాక్షి)
నిధులువిడుదల చేయకుండా సమీక్ష సమావేశాల అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ఎద్దేవే చేశారు. రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులు శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో చిన్న నీటి వనరులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో హామీలు తప్ప నిధుల ఊసే లేదని విమర్శించారు. ఆర్భాటపు హామీలు చేయడంలో కాంగ్రెస్ మొదటి స్థానంలో ఉందని జహంగీర్ అన్నారు. జిల్లాలో చిన్న నీటి వనరులపై గత ప్రభుత్వాల మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా హామీల కే పరిమితం అయ్యిందని నిధుల విడుదల ఊసే లేదని, బునాదిగా ని పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వల విషయాన్ని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఊరడింపు గా ప్రస్తావించారని నిధులు మాత్రం ప్రకటించలేదని అన్నారు. నిధులు విడుదల చేయకుండా సమీక్ష సమావేశాలతో ఒరిగేదేమీ లేదని ఇది ఆర్భాటపు ప్రచారానికే తప్ప దేనికి ఉపయోగపడదని అన్నారు. 2016-17 సంవత్సరంలో ప్రారంభించిన బునాధిగాని కాలువ 98 కిలోమీటర్లు విస్తీర్ణం ఉంటే 34 కిలోమీటర్ల పని మాత్రమే జరిగిందని కాలువ పూర్తి కావడానికి రూ 260 కోట్ల అంచనాకు కేవలం రూ 33 కోట్లు మాత్రమే మంజూరు అయినవని వారు అన్నారు. గత తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్ ప్రభుత్వాలు ఈ కాలువలను నిర్లక్ష్యం చేసినవి ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువల పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నవి అందుకే చిత్తశుద్ధి లేని మాటలు మాని నిధుల విడుదలపై దృష్టి పెట్టాలని వారు అన్నారు. ఈ అంశాలపై సిపిఎం ప్రజల్లోకి వెళ్లి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఇందులో భాగంగానే సెప్టెంబర్ 8,9 తేదీలలో అడ్డగూడూరు నుండి జిల్లా కలెక్టరేట్ వరకు గ్రామ గ్రామాన మోటార్ సైకిల్ యాత్ర నిర్వహించి 9న కలెక్టరేట్ ముందు మహాధర్న నిర్వహిస్తామని వారు తెలిపారు.

# యువత పారిశ్రామిక రంగాన్ని ఎంచుకోవాలి

**ఎం ఎస్ ఎం ఈ ల తోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు**

**సీనియర్ రిసోర్స్ పర్సన్. ఎర్ర శివరాజ్**

భువనగిరి ప్రతినిధి ,ఆగస్టు 31 (జనం సాక్షి)
చిన్న పరిశ్రమలను రక్షించుకునేందుకు యువత పారిశ్రామిక రంగంలో ప్రవేశించాలని సీనియర్ రిసోర్స్ పర్సన్ ఎర్ర శివరాజ్ పిలుపునిచ్చారు. సఫల్ శిక్షణ కార్యక్రమం లో భాగంగా రెండవ రోజు ముగింపు కార్యక్రమం లో ప్రసంగించారు. దేశంలో అధికశాతం యువత సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల తోనే ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతున్నారని శివరాజ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నవభారత్ డిగ్రీ కళాశాలలో మాట్లాడారు. మన దేశంలో సుమారు 6.3 కోట్ల ఎం ఎస్ ఎం ఈ లు పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారానే అధికశాతం ఎగుమతులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. దేశంలోని ఎగుమతుల్లో సుమారు 40 శాతం ఎగుమతులు కేవలం ఎం ఎస్ ఎం ఈ లు ద్వారానే జరుగుతుందన్నారు. . ఎం ఎస్ ఎం ఈ లను ప్రోత్సహించడం కోసం ప్రభుత్వం సెమినార్లు, ఎగ్జిబిషన్లు, వర్క్ షాపులు, అవార్డులు , గుర్తింపులు నిరంతరం కొనసాగించాలని ఆయన సూచించారు.ఈ శిక్షణా సమావేశంలో నవభారత్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిక్కా ప్రభాకర్ గౌడ్, రీసోర్స్ పర్సన్లు కొడారి వెంకటేష్, వగ్గు క్రిస్టోఫర్, మాటూరి దశరథ, ఆవుల వినోద్, అధ్యాపకులు పూల్ చంద్, సంతోష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.




# వికలాంగుల మండల మహాసభలను జయప్రదం చేయాలి

## చినపంగి నరసయ్య

పెన్ పహాడ్ ఆగస్ట్ 31 (జనం సాక్షి) :
సెప్టెంబర్ 5న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ లోని జరుగు వికలాంగుల జాతీయ వేదిక (ఎన్ పి ఆర్ డి) నియోజకవర్గ పరిధిలో గల మండల మహాసభలను జయప్రదం చేయాలని వికలాంగుల హక్కుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చినపంగి నరసయ్య కోరారు . శనివారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు ఈ మహాసభలలో వికలాంగులు ఎదుర్కొంటున్న సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న 6వేల రూపాయల పెన్షన్ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమించేలా తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. 2010వ సంవత్సరంలో ఏర్పడిన వికలాంగుల జాతీయ వేదిక అనాతి కాలంలోనే దేశవ్యాప్తంగా విస్తరించి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తున్న సంఘం వికలాంగుల హక్కుల జాతీయ వేదికని అన్నారు. మండలంలో ఉన్న వికలాంగులు అందరూ ఈ మహాసభలలో పాల్గొని మండల కమిటీని ఎన్నుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో నాయకులు రణపంగ కృష్ణ, మామిడి పరంధాములు, నెమ్మాది లక్ష్మి, లక్కపాక ముత్తయ్య, చందా లింగయ్య, తదితరులు పాల్గొన్నారు...



# ఉద్యోగులకు పదవి విరమణ సహజం

## -జడ్పీ సీఈవో అప్పారావు



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) :

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని జడ్పీ సీఈవో అప్పారావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో జరిగిన సూర్యాపేట ఎంపీఓ కొండపల్లి పరంకుశరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పంచాయతీ రాజ్ శాఖలో 42 సంవత్సరాల పాటు అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని అన్నారు.బిల్ కలెక్టర్ గా ఉద్యోగంలో చేరి నాలుగు దశాబ్దాల పాటు వివిధ హెూదాలలో ప్రజలకు సేవలు అందించి ఎంపీఓగా పదవీ విరమణ పొందటం హర్షనీయమని అన్నారు.తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలను పొందారని అన్నారు.పదవి విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ ఇది ప్రతి ఉద్యోగికి ఇది సహజమన్నారు.పరంకుశ రావు శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం పరంకుశరావు దంపతులను పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డిపిఓ మునావర్, డీఎల్పీఓ నారాయణరెడ్డి, తహశీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, వనపర్తి తహశీల్దార్ భాను ప్రకాష్, మాజీ జడ్పీటిసి జీడి భిక్షం, అధికారులు, సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ విద్యాసాగర్



కొండమల్లేపల్లి ఆగస్టు 31 ( జనం సాక్షి ) :

దేవరకొండ డివిజన్ వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ విద్యాసాగర్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదని, విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదని, విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలపాలన్నారు. ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలలో గాని, వ్యాపార సముదాయాలలో గాని, వీధుల వెంట ఉన్న విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదన్నారు. ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదని తెలిపారు,బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలని, కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదని, చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలన్నారు. ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదన్నారు గాలి, దుమారం, వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టు కోరాదని అన్నారు.ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను అని అన్నారు ఉరుములు మెరుపు లతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయాలన్నారు.వర్షం వస్తున్నప్పుడు టీవీ, ఫ్రిడ్జ్, వాటర్ మోటర్స్ మరియు కంప్యూటర్ల స్విచ్ లను ఆఫ్ చేయవలన్నారు. లేనిచో షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుందని సూచించారు. కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదన్నారు ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెల్లాలన్నారు ప్రతి కరెంటు వస్తువుకు ఎర్త్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు వర్షాకాలంలో విద్యుత్ శాఖ అధికారుల సూచనలు సలహాలు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# ఘనంగా రాజీవ్ నగర్ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహెూత్సవం..

భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 31(జనం సాక్షి) :

భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం నాడు రేణుక ఎల్లమ్మ దేవి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర స్వామి పూజ, అభిషేకం నిరహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బియ్యలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి కల్యాణాన్ని రమణీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, రాజీవ్ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:వీరేందర్



చిట్యాల ఆగస్ట్ 31(జనంసాక్షి)

రానున్న మూడు రోజులు భారీ వర్ష సూచన ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ వీరేందర్ అన్నారు.చిట్యాల మున్సిపల్ కార్యాలయంలో శనివారం నాడు భారీ వర్షాల నేపథ్యంలో అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్నటువంటి ఇండ్లను గుర్తించి అటువంటి ఇండ్లలో ఉన్నటువంటి ప్రజలను వేరే చోటికి తరలించాలని అధికారులను ఆదేశించారు. మురికి కాలువలు నిండి బయటకు ప్రవహించకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ స్తంభాలను తాకవద్దని , అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని ఏదైనా సమస్యలు ఉంటే 9908518175 కంట్రోల్ రూమ్ నెంబర్ కి కాల్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం అందచేత

హుజూర్ నగర్, ఆగస్టు 31 (జనంసాక్షి): అనారోగ్యంతో బాధపడుతున్న హుజూర్ నగర్ పట్టణ 14వ వార్డుకు చెందిన బైరం వెంకయ్యకి 14వ వార్డు బూత్ ఇంచార్జ్, వార్డు అధ్యక్షుడు కోల్లపూడి యోహన్ ఆధ్వర్యంలో శనివారం బూత్ కమిటీ ద్వారా రూ.7000 ల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కోల్లపూడి యోహాన్ మాట్లాడుతూ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన బైరం వెంకయ్య గత ఐదు సంవత్సరాలుగా పేగు పూత వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతుండగా 14 వ వార్డు బూత్ కాంగ్రెస్ కమిటీ తరఫున ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారంతో ఆర్థిక సహాయాన్ని బాధితుడికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ బూత్ ఇంచార్జ కోల్లపూడి యోహాన్, దుగ్గి సైదులు, మామిడి అశోక్, కోల్లపూడి కాంతయ్య, శివనేని అబ్రహం, కోల్లపూడి ప్రవీణ్, పెద్దారపు రామకృష్ణ, లచ్చుమల్ల సైదులు, బువ్వ బాబు, నిఖిల్, విక్రమ్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.





# సెప్టెంబర్ 3న శౌర్య యాత్ర ప్రారంభం

చిట్యాల ఆగస్ట్ 31(జనంసాక్షి)

వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 3వ తేదీన గుండ్రాంపల్లి లో శౌర్య యాత్ర ప్రారంభించ నున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ లు తెలిపారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో అమరవీరుల స్తూపం వద్ద శనివారం నాడు శౌర్య యాత్ర కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంసేనల, నిరంకుశ దాడులు, రజాకారుల దోపిడీ ,ఆకృత్యాలు, నెహ్రూ సైన్యాల అరాచకాలు, వాటిని ఎదిరించి, మట్టి కల్పించిన వీర గాథల్ని, వాటికి సాక్షంగా నిలిచి ఎదురుతిరిగిన గుండ్రాంపల్లి వంటి పల్లెలు మరియు సాయుధ పోరాట బాట వీధి వీధిలో మెరిసే నెత్తుటి పూతోట, తలుస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జరిపే శౌర్య యాత్ర ను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు తమ కళా ప్రదర్శనలు చేస్తూ, ఉద్యమ పల్లెల్ని ,యోధుల సమాధుల్ని, స్మరించేందుకు ఆటపాటల్లో వారి ఆశయాలని, నెమరు వేసుకొని, రేపటి దిశగా నడిచేందుకు, నడిపించేందుకు శౌర్య యాత్రకు స్వాగతం పలకాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చిట్యాల రూరల్ మండల కార్యదర్శి అరూరి శ్రీను, సిపిఎం మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఎండి జహాంగీర్, జోగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాకపోకలకు అంతరాయం కలగకుండా చెత్త తొలగింపు

చింతలపాలెం (జనంసాక్షి)

సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలోని బైపాస్ రోడ్ లో ఉన్న బ్రిడ్జిపై చెత్తా చెదారాన్ని జెసిబి ల సహాయంతో తొలగించి రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరాల కొండారెడ్డి,లిఫ్ట్ చైర్మన్ మల్లెల వెంకట రెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శి సైదులు,దొండపాడు రైతు వేదిక అధ్యక్షులు కలగొట్ల చిన్న వెంకటరెడ్డి, చింతలపాలెం మండల సోషల్ మీడియా అధ్యక్షులు దొంగల కార్తిక్ యాదవ్,ఐఎన్టి యుసి నాయకులు చింతిరాల రవీందర్,కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి వెంకటప్ప రెడ్డి,బారెడ్డి రామకృష్ణారెడ్డి, మారుడి నరసింహారావు,దొంగల భూషయ్య, చింతకుంట్ల కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బీసీల కుల గణన నిర్వహించాలనే ది చిరకాల కోరిక

**స్థానిక ఎన్నికలలో బీసీలకు దమాషా మేరకు రిజర్వేషన్లు అమలు కావాలి**

**మూడేళ్ల పదవీకాలం ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చింది**

**కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకులాభరణం కృష్ణమోహన్ రావు**





భువనగిరి ప్రతినిధి ఆగస్టు 31 (జనంసాక్షి)
బలహీనవర్గాల కుల గణన నిర్వహించాలనే ది తన చిరకాల కోరిక అని, బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఎలాంటి అడ్డంకులు లేకుండా నిర్వహించడానికి ,రాష్ట్ర ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని భగవంతుని కోరుకుందాం అన్నారు.కుల గణన నిర్విఘ్నంగా కొనసాగాలి అని ,స్థానిక ఎన్నికల్లో బీసీలకు ధమాషా మేరకు రిజర్వేషన్లు అమలు పరచాలన్నారు.తన మూడేళ్ల పదవి కాలం ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని కుల గణన కు సంబంధించిన ప్రశ్నావళి రూపొందించి ప్రభుత్వానికి అందజేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ల కు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించాలన్నారు. మూడేళ్ల పదవి కాలంలో బీసీ కమిషన్ చైర్మన్ గా అంకిత భావంతో పనిచేయగలిగానని వకుళభరణం సంతోషం వ్యక్తం చేశారు.ఇలాంటి మహత్తర ఘట్టంలో కుల గణన చేపట్టాలని తీర్మానం చేసి ప్రభుత్వాన్ని పంపించే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. ఇంటింటి సర్వే నిమిత్తం ప్రశ్నావళి రూపొందించి ప్రభుత్వానికి అందజేసే కార్యాచరణలో భాగంగా పూర్తి కావడం జీవితంలో గొప్ప సంఘటనగా గుర్తిండి పోతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తన పదవీకాలంలో నేటితో ముగుస్తున్నప్పటికి ప్రభుత్వం ఎలాంటి బాధ్యతలు అప్పగించిన అంకితభావంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీ లలోని సంచార విముక్తి జాతులు ,కులాలు ఇప్పటికీ ఆధునిక అభివృద్ధిని అందుకోలేక పోతున్నారని కుల సర్వే పూర్తి అయ్యాక వచ్చిన సమగ్ర సమాచారంతో వారి జీవన ప్రమాణా లలో మెరుగుదల తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వం ది అన్నారు. ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి అన్నారు.స్థానిక సంస్థలలో డెడికేటెడ్ కమిషన్ గా బీసీ రిజర్వేషన్లను నిర్ణయించడానికి విశేషంగా పనులను చేశానని అయితే గడువు ముగియటం కారణంగా తుది నివేదిక ఇవ్వకుండానే నిష్క్రమణించడం కొంత ఇబ్బంది కలిగిస్తుందని ఆవేదనకు లోనయ్యారు. భవిష్యత్తులో ఈ ప్రక్రియ విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కోరుతున్న విధంగా ప్రజా ప్రాతినిధ్యం పెరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .ఇన్నాళ్లుగా తన పదవీ బాధ్యతలను కొనసాగించడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పదవులు నిర్వహించడం తన జీవితంలో కొత్తేమి కాదని ఏ జాతుల హక్కుల కోసం కృషి చేశానో ఆ వర్గాలకు చెందిన బీసీ కమిషన్ చైర్మన్ గా పనిచేయడం తన జీవితంలో మధుర ఘట్టం అని ఆయన తెలిపారు. శనివారం నాడు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో గడపడం ఆనందంగా ఉంది అన్నారు. యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కరరావు స్థానిక ఆర్డిఓ జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఆయన దర్శన ఏర్పాట్లలో పాల్గొన్నారు. స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు అర్చక స్వాములు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు.



## ఘనంగా శ్రీ ఆంజనేయస్వామి దుర్గామాత దేవాలయ రెండవ వార్షికోత్సవ వేడుకలు

కొండమల్లేపల్లి, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :
శ్రీ ఆంజనేయ స్వామి దుర్గామాత దేవాలయ రెండవ వార్షికోత్సవ వేడుకలు శనివారం మండల కేంద్రంలోని దుర్గా నగర్ కాలనీలో మాజీ జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి సారథ్యంలో ఘనంగా నిర్వహించారు పాల గణపతి శర్మ వేద పండితుల మంత్రోచ్ఛారణ, పూజల మధ్య గాయత్రి హెూమం, ఆంజనేయ స్వామి అభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా పాల్గొన్నారు వారితో పాటు ఈ కార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాస్, నారాయణరెడ్డి, మాజీ ఎంపిటిసి వస్కుల తిరుపతయ్య, మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, మాజీ వార్డు సభ్యులు కొడిదల వెంకటయ్య, తోటపల్లి కృష్ణ, వస్కుల శ్రీను, వస్కుల వెంకటేష్, దుర్గా నగర్ కాలనీ వాసులతోపాటు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశంకు అవమాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలి

*నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్*

శాలిగౌరారం ఆగస్టు 31 (జనం సాక్షి)
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శుక్రవారం మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ వద్దకు ఎమ్మెల్యే వేముల వీరేశం మంత్రులకు స్వాగతం పలికేందుకు చేరుకోగా అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు అనుమతి లేదంటూ నిరాకరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం శాలిగౌరారం మండల కేంద్రంలో గోపీనాథ్ మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన వేముల వీరేశమును అనుమతి లేదంటూ పోలీసులు నిరాకరించడాన్ని తీవ్రంగా ప్రతి ఒక్కరు ఖండించాల్సిన అవసరం ఉందని, విధుల్లో ఉన్న పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. దళిత ఎమ్మెల్యే పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును మానుకోకపోతే సమాజం తగిన బుద్ధి చెప్పక తప్పదని , వెంటనే పోలీస్ అధికారులు ఎమ్మెల్యే వేముల వీరేశానికి క్షమాపణలు చెప్పి అలాంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉన్నత పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్యే వేముల వీరేశం ను మంత్రులకు స్వాగతం పలికేందుకు అనుమతికి ఇవ్వకపోవడం అవమానించడమే అని , దీనిపట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.

## నియోజకవర్గ కేంద్రంలో వారానికి ఒకసారి ప్రజాదర్బారు నిర్వహించాలి..

### మంత్రి ఉత్తమ్ కు సిపిఐ వినతి



నేరేడుచర్ల( జనంసాక్షి):
హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో వారానికి ఒకసారి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలు ఆలకించాలని మంత్రి ఉత్తమ్ కు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు, విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పార్టీ ముఖ్య లతో కలిసి మాట్లాడుతూ. మంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసి తొమ్మిది నెలలే అయినప్పటికీ అభివృద్ధిని పరుగులు తీయించడాన్ని సిపిఐ అభినందిస్తుందని, అయితే సామాన్య ప్రజలు మంత్రిని కలుసుకోవడం కొంత ఇబ్బందిగానే ఉన్నదని, ఎప్పుడూ చుట్టూ వందలకొద్దీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మంత్రి చుట్టూ ముట్టి ఉండటం వల్ల పేద మధ్య తరగతి ప్రజలు మంత్రిని నేరుగా కలవలేక పోతున్నారని ప్రజల ఇబ్బందులను గమనించి వారానికి ఒకసారి ప్రజా దర్బార్ నిర్వహిస్తే ప్రజల మధ్య, ప్రజలతో కలిసి మెలిసే విధంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాదులో జ్యోతిరావు పూలే భవన్లో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు ఎలాగైతేప్రజా దర్బార్ నిర్వహించి నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారో అదేవిధంగా హుజూర్నగర్ నియోజకవర్గంలో కూడా జిల్లాకు చెందిన ఇరిగేషన్ శాఖ మంత్రి ప్రజా దర్బార్ నిర్వహిస్తే హుజూర్ నగర్ తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న సామాన్యులంతా మంత్రిని నేరుగా కలుసుకునే అవకాశం కలుగుతుందని ఈ దిశగా సానుకూల ఆలోచన చేయాలని ఆయన కోరారు.నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద మూసి పై రిజర్వాయర్ నిర్మిస్తే ఇక్కడి రైతులకు రెండు పంటలు సమృద్ధిగా పడుతాయని, హైదరాబాదులో నిత్యం పడుతున్న వర్షాల వల్ల మూసి నిత్యం ప్రవహిస్తుందని, ఒకవేళ కృష్ణ పరివాహక ప్రాంతంలో వర్షాలు సరిగ్గా పడకపోయినా ఈ రిజర్వాయర్ వల్ల ఈ ప్రాంతం ఎల్లప్పుడూ సస్య శ్యామలంగా ఉంటుందని ఆ వైపుకు ప్రభుత్వం ఆలోచన చేయాలని ఆయన కోరారు.ఆయన వెంట నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,తదితరులు ఉన్నారు.


## మున్సిపల్ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు

నల్గొండటౌన్, ఆగష్టు 31(జనంసాక్షి)
నల్గొండ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల నల్గొండ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ కోరారు. అలాగే పట్టణంలో వర్షాలు వల్ల ఏదైనా సమస్య వస్తే నల్గొండ పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ 086822 20100 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కాల్ సెంటర్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.




## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం

చిట్యాల ఆగస్ట్ 31(జనం సాక్షి)బీ
చిట్యాల పట్టణ కేంద్రం లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సహకారంతో వాసవి కంటి ఆసుపత్రి వారు విద్యార్థులకు , తల్లిదండ్రులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంటి వైద్య నిపుణులు కంటి సమస్యలు రాకుండా ఉండాలంటే ఎటువంటి చర్యలు తీసుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు .అనంతరం హిందుస్థాన్ స్కౌట్ అండ్ గైడ్స్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా స్కౌట్స్ ట్రైనింగ్ తీసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి ,పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి , ఏ ఓ పోల గోవర్ధన్ వ్యాయామ ఉపాధ్యాయుడు రాము, వాసవి కంటి ఆసుపత్రి డాక్టర్ కయుముద్దీన్ ,,హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ సెక్రటరీ కడప సజిత్ కుమార్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్ ఆర్ వి ఎల్ ఎన్ ప్రసాద్, డిస్టిక్ ఆర్గనైజర్ బి తిరుమలేష్ , స్కౌట్ మాస్టర్లు, అభినవ్ కుమార్ నందకిషోర్, రామ్ కిరణ్, వాసు, సిద్ధార్థ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా పనులు చేపట్టాలి

**బస్వాపురం ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేసి సాగునీరు అందించాలి..**

**నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలి..**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ..**




భువనగిరి ప్రతినిధి ఆగస్టు 31 (జనం సాక్షి)
కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా పనులు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ డిమాండ్ చేశారు. జిల్లాలోని 10 మండలాల్లో 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే బస్వాపురం రిజర్వాయర్ ను తక్షణమే పూర్తి చేయాలని, నిర్వాసితులందరికీ వెంటనే పరిహారంవిడుదల చేయాలనికోరారు. స్థానిక సుందరయ్య భవన్, సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షతన జరగక సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .తీవ్ర వర్షాభావ, కరువు పీడిత ప్రాంతమైన జిల్లాను సస్యశ్యామలం చేయడానికి గత పాలకులు 11.39 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న బస్వాపురం రిజర్వాయర్ ఏళ్లు గడుస్తున్నా ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలందరికీ సాగునీరు అందించడానికి తమ భూములను, గ్రామాలను, ఆస్తులను సర్వం కోల్పోతూ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఎందుకు పరిహారము చెల్లించి పునరవాసం కల్పించడం లేదని అన్నారు. తిమ్మాపురం గ్రామంలో 2230 ఎకరాల భూమికి 1760 ఎకరాల భూమి ముంపుకు గురవుతుంటే వారికి ఇవ్వవలసిన రూ. 162 కోట్ల రూపాయలు ఎందుకు రైతులకు చెల్లించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా బడ్జెట్ ను విడుదలచేసి, కాలువలను మొత్తం పూర్తిచేయాలని అన్నారు. మండలం నుండి కాలువ పోయే ప్రతి గ్రామంలో డిస్ట్రిబ్యూటర్ మరియు మైనర్ కాలువలను నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య , ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య , పాండాల మైసయ్య , మోటెఎల్లయ్య , అబ్దుల్లాపురం వెంకటేష్ , కొండాపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



**పెండింగ్ కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలి**

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 31 (జనం సాక్షి) :
పెండింగ్ కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు అన్నారు. శనివారం సెప్టెంబర్ 28 వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. యాదాద్రి భువనగిరి డి. సి. పి. రాజేష్ చంద్ర, ఎక్సయజ్ ఎస్. పి. సైదులు, ట్రాఫిక్ఎ.సి.పి ప్రభాకర్ రెడ్డి, ఎక్సయజ్ సి. ఐ. రాధాకృష్ణ, భువనగిరి సబ్ జైలు సూపరింటెండెంట్ లకు శాఖా పరంగా తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు చేశారు. ఇప్పటి వరకు పెండింగులో ఉన్న రాజీ పడదగు క్రిమినల్ కేసులలో అధిక కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, ట్రాఫిక్ కేసుల పరిష్కారం అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇవే కాకుండా జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించి జిల్లా స్థాయిగా వివిధ కోర్టులలో పెండింగులో ఉన్న క్రిమినల్ కేసుల విచారణ తీరు, ఎన్. బి. డబ్ల్యూ పెండింగు వంటి అంశాలపై సమీక్షించారు.

# బస్వాపురం ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేసి సాగునీరు అందించాలి..

**నిర్వాసితులందరికీ వెంటనే డబ్బులు విడుదల చేయాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 31 (జనం సాక్షి) :
జిల్లాలోని 10 మండలాల్లో 1.88 లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందించే బస్వాపురం రిజర్వాయర్ ను తక్షణమే పూర్తి చేయాలని, నిర్వాసితులందరికీ వెంటనే డబ్బులు విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలోని సిపిఎం భువనగిరి మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యురాలు కొండమడుగు నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ, కరువు పీడిత ప్రాంతమైన యాదాద్రి భువనగిరి జిల్లాను సస్యశ్యామలం చేయడానికి గత పాలకులు 11.39 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తున్న బస్వాపురం రిజర్వాయర్ ఏళ్లు గడుస్తున్నా ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలందరికీ సాగునీరు అందించడానికి తమ భూములను, ఊర్లను, ఆస్తులను సర్వం కోల్పోతూ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన నిర్వాసితులకు ఎందుకు పరిహారము చెల్లించి పునరవాసం కల్పించడం లేదని అన్నారు. ఒక తిమ్మాపురం గ్రామంలో 2230 ఎకరాల భూమికి 1760 ఎకరాల భూమి ముంపుకు గురవుతుంటే వారికి ఇవ్వవలసిన రూ. 162 కోట్ల రూపాయలు ఎందుకు రైతులకు చెల్లించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా బడ్జెట్ ను విడుదలచేసి, కాలువలను మొత్తం పూర్తిచేయాలని అన్నారు. మండలం నుండి కాలువ పోయే ప్రతి గ్రామంలో డిస్ట్రిబ్యూటర్ మరియు మైనర్ కాలువలను నిర్మించి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నిర్మాణం కోసం, నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య , ఏదునూరి మల్లేశం, కొండా అశోక్, మండల కమిటీ సభ్యులు సిలివేరి ఎల్లయ్య , పాండాల మైసయ్య , మోటెఎల్లయ్య , అబ్దుల్లాపురం వెంకటేష్ , కొండాపురం యాదగిరి పాల్గొన్నారు.

**భారీ వర్షాలు కురుస్తున్నందున**

**ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలి**

**ఎంపిడిఓ రాంరెడ్డి**

కొండమల్లేపల్లి, ఆగస్టు 31 ( జనంసాక్షి ) :
మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాలలో మౌళిక సమస్యలు రాకుండా చూసుకోవాలని ఎంపిడిఓ రాంరెడ్డి అన్నారు శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలతో అత్యవసర సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాలలో తండాలలో పురాతన మిద్దెలలో, పూరి గుడిసెలలో నివాసం ఉంటున్న వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అదేవిధంగా గ్రామాలలో కరెంట్, మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్యలు, రోడ్లు వీధుల వెంట వర్షపు నీరు రాకుండా పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేపించాలన్నారు గ్రామాలలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా విద్యుత్ అధికారులతో అందుబాటులో ఉండాలన్నారు చిన్నపిల్లల వృద్ధులు మహిళలు గర్భిణీలు భారీ వర్షాలు కురుస్తున్నందున సమస్యలు రాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు గ్రామాలలో ఏమైనా ముఖ్యమైన సమస్యలు ఉంటే ఉన్నత అధికారులకు తెలుపాలని సూచించారు వారితోపాటు ఈ కార్యక్రమంలో ఎంపీఓ సివిఎన్ రావు, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్ లో పలు ఇళ్లల్లో చేరిన వర్షపు నీరు





హుజూర్ నగర్, ఆగస్టు 31 (జనంసాక్షి):
పట్టణంలోని పలు వార్డుల్లో ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరి పలు ఇబ్బందులు పడుతున్నారు. హుజూర్ నగర్ పట్టణంలోని 18 వ వార్డు లింగగిరి రోడ్డులో డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేక ఇళ్ళలోకి వర్షపు నీరు చేరింది. ఆ వార్డులోని యలక జానయ్య ఇంటిలోకి మురుగునీరు డ్రైనేజీలు పూడికతీత లేకపోవడంతో ఇళ్లలోకి వర్షపు నీరు వస్తుందన్నారు. డ్రైనేజీ నీరు, వీధిల నుండి వచ్చే మురుగు కాలువ పూర్తిగా చెత్త చెదారంతో పూడిపోయి కొద్దిపాటి వర్షానికి ఇళ్లలోకి చేరుతుందన్నారు. మురుగునీరు గురించి మున్సిపాలిటీ అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన మాగోడు ఎవరు పట్టించుకోవడం లేదంటూ అక్కడ స్థానికులు ఆరోపిస్తున్నారు. నూతన డ్రైనేజి కోసం అధికారులు రావడం చూసి పోవడం తప్ప సమస్యను పరిష్కారం చేసేవారే కరువయ్యారు అని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టిసారించి మరొకసారి సమస్య పునరావృతం కాకుండా చూడాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోని ఒకటో వార్డు దద్దనాల చెరువు కాలనీలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరిందన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

**భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

హుజూర్ నగర్, ఆగస్టు 31 (జనంసాక్షి):
రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణ, మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శనివారం హుజూర్ నగర్ ఎస్సై జి. ముత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు నిండి పలు గ్రామాలకు చెరువుల నుండి, వాగుల ద్వారా భారీగా నీరు వచ్చే ప్రమాదం ఉన్నది. చెరువులు, కల్వర్టు (బ్రిడ్జి)ల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు, పురాతనమైన శిధిలమైన భవనాలలో నివసించే వారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు పట్ల రైతులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటే వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 కు ఫోన్ చేసి సమాచార ఇవ్వాలన్నారు.

# కాంగ్రెస్ బిజెపి నాయకులు "కారు"పై కూతలు మానుకోవాలి

**రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుంది**

**తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చినందుకు తలలు పట్టుకుంటున్నారు**

**ముఖ్యమంత్రికి ఢిల్లీ ప్రయాణం మీద ఉన్న ధ్యాస తెలంగాణ అభివృద్ధిపై లేకపాయే**

**కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి బిఆర్ఎస్ పార్టీపై నిందలు వేయడం చేతకానితనం**

**బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బచ్చు రామకృష్ణ**



మర్రిగూడ, ఆగస్టు 31( జనం సాక్షి )

బిఆర్ఎస్ పార్టీ పై కాంగ్రెస్ బిజెపి పార్టీలు విష ప్రచారాలకు తెరతీస్తున్న వైనం యావత్ తెలంగాణ సమాజం చీదరించుకుంటుందని ఆపార్టీ సీనియర్ నాయకులు బచ్చు రామకృష్ణ అన్నారు, మర్రిగూడ మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు, బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే గత కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు తెలంగాణపై జరిపిన విధ్వంసం వివక్ష కారణంగా తెలంగాణలో పేదరికం ఆకలి చావులు యువతకు ఉద్యోగాల కల్పనలో అన్యాయం రైతుల కన్నీటి వ్యవసాయం అరాచకాలకు చెలించి నీళ్లు నిధులు నియామకాలు అన్న నినాదంతో అన్నిటికీ ఏకైక పరిష్కారం ప్రత్యేక రాష్ట్రం అని నమ్మిన కేసీఆర్ తన ఉన్నత పదవులకు శాసన సభ్యత్వానికి రాజీనామా చేసి త్యాగాల పునాదులపై నిర్మించబడ్డదే బిఆర్ఎస్ పార్టీ అలాంటి పార్టీ చిత్తశుద్ధి ఏమిటో తెలంగాణ సమాజానికి బాగా తెలుసునని రాష్ట్ర ప్రయోజనాల కోసమే పుట్టిన పార్టీ బి ఆర్ ఎస్ ఏ పార్టీలో కలవబోదని అలాంటిదే జరిగితే మొదటగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో ఇప్పటికే ఊచలు లెక్కపెట్టే వారని వెరసి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలో పడి ఉండేదని అలాంటి అఘాయిత్యం కేవలం సీఎం రేవంత్ రెడ్డికే ఉందని పలుమార్లు ప్రధానమంత్రిని ఉద్దేశించి బడే భాయ్ చోటే భాయిగా వారి చీకటి సంబంధాలేమిటో నిజంగా బిజెపితో సఖ్యత కోరుకునే వారెవరో అందరికీ తెలుసని కాంగ్రెస్ లోని కొంతమంది నాయకులు ఆ పార్టీలోనే ఏకనాథ్ షిండేలుగా ఉన్నా బిఆర్ఎస్ పై చౌకబారు ఆరోపణలు చేస్తుంటే హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు అదేవిధంగా కొంతమంది బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్లో విలీనం అవుతుంది అంటూ చేస్తున్న దుష్ప్రచారానికి బదులిస్తూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్లో విలీనమే అయ్యేది ఉంటే ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికలలో తెలంగాణలో బిజెపికి ఒక్క స్థానం కూడా దక్కి ఉండేది కాదని అంతేకాక కేంద్రంలో బిజెపి ప్రభుత్వమే ఉండేది కాదని వారు గుర్తు చేశారు బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ పై గెలవలేక కేంద్ర బిజెపి ప్రభుత్వం అక్కస్సుతో ఏ ఆధారాలు లేకున్నా ఢిల్లీ లిక్కర్ కేసు అని ఎమ్మెల్సీ కవితను సుమారు ఆరు నెలలపాటు జైల్లో ఉంచిన ఎన్ని ఒత్తిళ్లకు గురిచేసిన అదరక బెదరక న్యాయ వ్యవస్థను నమ్ముకున్న వారమే కానీ ఎవరితో లాలూచీలు పోలేదని అలాంటి దౌర్భాగ్యం ఏదైనా ఉంది అంటే అది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికే ఉంది తప్ప మరెవరికి లేదని ఓటుకు నోటు కేసులో అన్ని ఆధారాలు సాక్ష్యాలు ఉన్న రేవంత్ రెడ్డికే బెయిల్ వచ్చినప్పుడు లిక్కర్ కేసులో ఎలాంటి ఆధారాలు లేవని సుప్రీం కోర్టు ధర్మాసనం ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు చేసింది కడిగిన ముత్యంలా వచ్చిన ఎమ్మెల్సీ కవిత పై కొంతమంది ఇరు పార్టీ కుహనా నాయకులు విష ప్రచారంచేస్తూ వారి సంబంధాలు ఎవరితో ఎవరు కొనసాగిస్తున్నారో యావత్ తెలంగాణ సమాజానికి తెలుసునని ఇలాంటి చౌకబారు ఆరోపణలు ప్రచారాలు మానుకొని ప్రజాహితమై పనిచేయాలని వారు హితవుపలికారు సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు రామిడి వెంకట రమణారెడ్డి, బిఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కొనెడ్డి యాదయ్య, రాపోలు యాదగిరి, కొండాపురం నరేష్, గౌస్ తదితరులు ఉన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి..

**గణేష్ మండప నిర్వాహకులు విగ్రహాల ఏర్పాటు అనుమతి కొరకు https://policeportal.tspolice.gov.in/index.html అప్లికేషన్ నందు తప్పని సరిగా నమోదు చేసుకోవాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

నల్గొండటౌన్, ఆగష్టు 31(జనంసాక్షి)



గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుత వాతావరణంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా నిర్వహించుటకు గాను పోలీస్ యంత్రాంగం ముందస్తు భద్రతా చర్యలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాలలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు https://policeportal. tspolice. gov.in/index.htmఅనే site నందు వివరాలు పొందు పరచి అప్లికేషన్ ను సంబంధిత పోలీస్ స్టేషన్ నందు అందించాలని జిల్లా ఎస్పీ ప్రకటనలు తెలిపారు.

గణేష్ మండప నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.

షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి.గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలి.

గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.అధిక శబ్దకాలుష్యం చేసే స్పీకర్లను ఏర్పాటు చేయరాదు.

మండపాల వద్ద రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం.విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా DAIL 100 కి సమాచారం అందించాలి.

# అక్రమ గంజాయిని రవాణా చేస్తున్న నలుగురు నిందితులు అరెస్ట్

**వీరి వద్ద నుండి సుమారు రూ.4000 వేల రూపాయల విలువ గల 140 గ్రాముల గంజాయి, రూ. 2500/- విలువ గల స్పస్మో ప్రోక్షోవెన్ మత్తు టాబ్లెట్స్, నాలుగు సెల్ ఫోన్లు, ఒక బైక్ స్వాధీనం**



నల్గొండటౌన్, ఆగష్టు 31(జనంసాక్షి)

తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ లో డ్రగ్స్ నిర్మూలన నిమిత్తం, ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తు,తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో బాగంగా నల్లగొండ జిల్లాలో శరత్ చంద్ర పవార్ నల్లగొండ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడం కొరకు మిషన్ పరివర్తన్ ను తీసుకు రావడం జరిగినది, ఇందులో బాగంగా డీస్పీ, శివరాం రెడ్డి, నల్గొండ పర్యవేక్షణలో, చండుర్ ఇన్-చార్జ్ సిఐ ఆధ్వర్యంలో 30.08.2024 రోజున సాయంత్రం 0400 గం. లకు మాచెర్ల నుండి నల్లగొండ కు తెలకంటి గూడెం మీదుగా వచ్చి, టోల్ ప్లాజా (తెలకంటిగూడెం) వద్ద నలుగురు వ్యక్తులు గంజాయి పంచుకుంటునరన్న నమ్మదగిన సమాచారం మేరకు, కనగల్ యస్.ఐ పి. విష్ణు మూర్తి వారి సిబ్బంది తో యుక్తముగా టోల్ ప్లాజా (తెలకంటిగూడెం) దగ్గరలో చెట్టు వద్ద నల్గురు వ్యక్తులు ఒక మోటార్ సైకల్ తో యుండి గంజాయి పంపిణీ చేయుచుండగా ,యస్. ఐ తన సిబ్బందితో యుక్తంగా పట్టుబడి చేసి, విచారణ చేయగా! వారు తమ పేర్లు ఎస్డి షోహెబ్ తండ్రి జమీర్, ఎండి. ఇమ్రాన్ పాషా తండ్రి ఖలీల్ పాషా, గంటెకంపు దుర్గా ప్రసాద్ తండ్రి వెంకన్న, శీలం అభినయ్ తండ్రి శ్రీనివాస్ రావుఅని తెలిపి, ఇందులో ఎస్డి షోహెబ్, శీలం అభినయ్లు 140 గ్రాముల గంజాయి, 25 %ంష్త్రవవ్ం% స్పస్మో ప్రోక్షోవెన్ మత్తు టాబ్లెట్స్ (197 %ఖఎశ్రీవ్ం%) తీసుకొని ఎండి. ఇమ్రాన్ మరియు గంటెకంపు దుర్గా ప్రసాద్ల కు విక్రయిస్తుండగా పోలీస్ వారు పట్టు బడి చేసి, వారి వద్ద నుండి అందాజ 140గ్రాములు గంజాయిని, (4) సెల్ ఫోన్ లు, మరియు గంజాయి తీసుకరావటానికి ఉపయోగించిన స్పలెండర్ ప్లస్ బైక్ బీరింగ్ నెంబర్ %ూ్రా 24 ూశ% 0465 లను స్వాదిన పరుచుకున్నారు. పై వ్యక్తులు రెండు నెలల నుండి ఇట్టి గంజాయిని మరియు మత్తు కలిగించే టాబ్లెట్లు వాడుతున్నామని, ఇట్టి మత్తు కలిగించే టాబ్లెట్లు మాచర్ల కు చెందిన శీల అభినయ్ దగ్గరకొనుగోలు చేసే వారు,గంజాయిని మాచర్ల లోని గుర్తు తెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసి వాడుకుంటున్నారు. మిషన్ పరివర్తన లో బాగంగా,నల్గొండ ఎస్ పి,జిల్లా సమాచార నిమిత్తము, జిల్లా పోలీసు కార్యాలయము నంధు,గంజాయి పోలీస్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగినధి, ధీని లో బాగంగా ఫోన్ నం. 8712670266 ను అంధుబాటులోకి తేవడం జరిగినది, జిల్లా ప్రజలు ఎవరైనా ఇట్టి నెంబర్ కు ఫోన్ చేసి గంజాయి కి సంబంధించిన సమాచారం ఇవ్వవచ్చును, వారి వివరాలు గోప్యంగా ఉంచబడును. ఇట్టి గంజాయి కేసును డిఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో చండూర్ ఇన్-చార్జ్ సి.ఐ. కె.నాగరాజు ఆధ్వర్యంలో బాగంగా కనగల్ యస్.ఐ.,పి.విష్ణు మూర్తి, వారి సిబ్బంది సి. ఐ రైటర్ రమేశ్, సురేష్, రైటర్ రమేష్, వెంకన్న, వీరయ్య, దస్తగిరి, స్వామి,వెంకట్ రెడ్డి, లను, జిల్లా ఎస్పీ అభినందించారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ

**ఉచిత శిక్షణ, హాస్టల్ ,భోజన వసతి తో పాటు ఉద్యోగ అవకాశాలు**

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో**

**స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ**

భువనగిరి ప్రతినిధి, ఆగస్టు 31 (జనం సాక్షి)

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణ ఇవ్వనున్నట్లు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ ఆర్ లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యక్రమాన్ని మేధా చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణ ,హాస్టల్ వసతి ,భోజనంతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అర్హత ఆసక్తి గల గ్రామీణ పట్టణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రీషియన్ (డొమెస్టేషన్ ) సోలార్ సిస్టం ఇన్స్టాలేషన్ సర్వీస్ ల కు ఆరు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,ఐటిఐ డిప్లమా ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కంప్యూటర్ హార్డ్ వేర్ , సెల్ ఫోన్ ,ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్ సిసిటీవీలు టెక్నీషియన్ ల శిక్షణకు ఆరు నెలల కాలవ్యవధి పదవ తరగతి ఉత్తీర్ణులై సాధించాలన్నారు . టైలరింగ్ ఎంబ్రాయిడరింగ్ జర్దోజి , క్విల్ట్, బ్యాగ్స్ మేకింగ్ ఆరు నెలల శిక్షణకు 8వ తరగతి పాస్ అయి ఉండాలనిముఖ్యంగా శిక్షణ పొందగోరే దరఖాస్తు దారులు 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలన్నారు. ప్రస్తుతం చదువుకుంటున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు జిరాక్స్ సేటు పాస్ ఫోటోలు ఆధార్ కార్డు ఆదాయ ధ్రువపత్రం తో హాజరుకావాలని జలాల్పూర్ గ్రామం, భూధాన్ పోచపల్లి మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాలకు కింది నెంబర్లను సంప్రదించవచ్చు అన్నారు

9133908000

9133908111

9133908222

9948466111 స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ తెలిపారు

# ఘనంగా దుమ్మెద బుచ్చయ్య ఉద్యోగ విరమణ సన్మానం

## టీఎస్ యుటిఎఫ్ పక్షాన ఘన సన్మానం

## ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి

మర్రిగూడ, ఆగస్టు 31,( జనం సాక్షి ) ఘనంగా టీఎస్ యుటిఎఫ్ పక్షాన దుమ్మెద బుచ్చయ్య ఉద్యోగ విరమణ సన్మానం, నల్గొండ జిల్లా మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు దుమ్మెద బుచ్చయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి పాల్గొని ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ,నల్గొండ జిల్లా ప్రధానకార్యదర్శి



పెరుమాళ్ల వెంకటేశం,జిల్లా కార్యదర్శి క్రిష్ణరెడ్డి ,ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన నిర్విఘ్నంగా కొనసాగాలి

## బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళభరణం కృష్ణమోహన్ రావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 31 (జనం సాక్షి) : కుల గణన నిర్విఘ్నంగా కొనసాగాలని...స్థానిక ఎన్నికల్లో బీసీలకు ధమాషా మేరకు రిజర్వేషన్లు అమలు కావాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. శనివారం యాదాదీశ్వరున్ని కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకున్నారు. స్వామివారి సన్నిధిలో గడపడం ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయ ఈవో భాస్కరరావు, ఆర్డిఓ అమరేందర్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య ఆయన దర్శన ఏర్పాట్లలో పాల్గొన్నారు.స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు అనంతరం వేద పండితులు అర్చక స్వాములు ఆయనకు వేద ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు. అనంతరం ఆలయం వెలపల విలేకరులతో మాట్లాడుతూ మూడేళ్ల పదవి కాలం ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని కుల గణనకు ప్రశ్నావళి రూపొందించి ప్రభుత్వానికి ఇచ్చామన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లకు నిర్దిష్ట ప్రణాళికలు అందజేశామన్నారు.పదవులు నిర్వహించడం తన జీవితంలో కొత్తవి కాదని ఏ జాతుల హక్కుల కోసం కృషి చేశానో ఆ వర్గాలకు చెందిన బీసీ కమిషన్ చైర్మన్ గా పనిచేయడం తన జీవితంలో మధుర ఘట్టం అని ఆయన తెలిపారు. బలహీనవర్గాలు కుల గణన నిర్వహించాలని చిరకాలంగా కోరుతున్నారని, అది ఎలాంటి అడ్డంకులు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడానికి శక్తిని ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి మహత్తర ఘట్టంలో కులగనణ చేపట్టాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించే అవకాశం రావడం, ఇంటింటి సర్వే నిమిత్తం ప్రశ్నావళి రూపొందించి ప్రభుత్వానికి అందజేసే కార్యాచరణలో భాగం అవడం జీవితంలో గొప్ప సంఘటనగా గుర్తుండి పోతుందని




ఆయన ఆనందం వ్యక్తం చేశారు.తన పదవి కాలం శనివారంతో ముగుస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఎలాంటి బాధ్యతలు అప్పగించిన అంకితభావంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో బీసీలలోని సంచార విముక్తి జాతులు కులాలు ఇప్పటికీ ఆధునిక అభివృద్ధిని అందుకోలేకపోతున్నారని కుల సర్వే పూర్తి అయ్యాక వచ్చిన సమగ్ర సమాచారంతో వారి జీవన ప్రమాణాలలో మెరుగుదల తీసుకురావాల్సిన బాధ్యతను ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో నిర్వర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.స్థానిక సంస్థలలో డెడికేటెడ్ కమిషన్ గా బీసీ రిజర్వేషన్లను నిర్ణయించ డానికి విశేషంగా కృషి చేశానని అయితే గడువు ముగియడం కారణంగా తుది నివేదిక ఇవ్వకుండానే నిష్క్రమించడం. కొంత ఇబ్బంది కలిగిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ ప్రక్రియ విజయవంతంగా ముగియాలని స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలు కోరుతున్న విధంగా ప్రజా ప్రాతినిధ్యం పెరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇన్నాళ్లుగా తన పదవి బాధ్యతలను కొనసాగించడానికి సహకరించిన రేవంత్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామపంచాయతీలో పని చేస్తూ మృతి చెందిన కార్మికుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

## యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి

వలిగొండ ఆగస్టు 31 (జనం సాక్షి) : గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు 35 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి వాటర్ మెన్ పల్లెర్ల మారయ్య శనివారం ఉదయం రెండు గంటలకు గుండెపోటుతో మృతి చెందారు. ప్రభుత్వం వెంటనే ఈ కుటుంబాన్ని ఆదుకొని వారికి ఇన్సూరెన్స్ ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని అతని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ప్రస్తుతం మాజీ సర్పంచ్ , స్థానిక ఎమ్మెల్యే మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా కార్మికులందరికీ 21 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని ప్రతి కార్మికునికి ఈఎస్ఐ పిఎఫ్ ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని చనిపోయిన కార్మికులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఉద్యోగస్తునికి పిఆర్సి వచ్చింది. రెండవ పియర్సి కూడా రావడానికి అవకాశం ఉంది కానీ గ్రామపంచాయతీ కార్మికులకు ఎలాంటి పిఆర్సి వర్తించలేదు కావున ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని



కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని జేఆర్వోలుగా నియమిస్తానన్న ప్రభుత్వం అందులో గ్రామ పంచాయతీలో చదువుకున్న కార్మికులందరికీ అర్హత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం, జిల్లా నాయకులు మధు, లలిత, రాములు ,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను దిగ్విజయంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే

మండపాలకు విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రులు మొదలుకొని నిమర్జనం పూర్తయ్యే వరకు అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. మండపాలలో అనుకోకుండా అగ్ని ప్రమాదాలు జరిగితే ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి అనే వాటి మీద అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఘనంగా పండగ వాతావరణంలో జరుపుకునేందుకు సహాయ సహకారాలు అందివ్వాలని తెలిపారు. గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై మండల స్థాయిలో, గ్రామాలలో సమన్వయ మీటింగులు ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు, గణేష్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, విగ్రహాలకు తగ్గట్లుగా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలని, నిమజ్జనానికి వినియోగించే వాహనాలకు కండిషన్లో ఉన్న వాహనాలను ఉపయోగించాలన్నారు. గణేష్ నిమజ్జనానికి తరలించే వాహన డ్రైవర్లు నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. శాంతి భద్రతలు పరిరక్షించే విధంగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో శాంతి సంఘం సభ్యులు, ఉత్సవ కమిటీల సభ్యులు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దారులు పాల్గొన్నారు.



# దళిత ఎమ్మెల్యే వేముల వీరేశం ను అవమాపరిచిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

## మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 31 (జనం సాక్షి ): దళిత ఎమ్మెల్యే వేముల వీరేశం ను అవమాపరిచిన పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రంలో జగ్జివన్ రాం విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ మాట్లాడుతూ శుక్రవారం జిల్లా కేంద్రంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటనలో భువనగిరి లో ఇరిగేషన్ శాఖ సమీక్ష సమావేశానికి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భువనగిరికి విచ్చేసిన సందర్భంగా హెలిప్యాడ్ వద్దకుస్వాగతం పలకడానికి వెళుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని పోలీసులు గుర్తుపట్టకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. గత 15 సంవత్సరాలు ప్రజాక్షేత్రంలో ఉంటూ రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా పనిచేస్తున్నాడని భువనగిరి నియోజకవర్గం పక్కన ఉన్న నియోజకవర్గం నిరంతరం ప్రజలలో ఉండే వ్యక్తి విరేశం ను గుర్తుపట్టకపోవడం చాలా బాధాకర విషయమన్నారు. వీరేశం దళితుడని అగ్రకుల కుట్రల ద్వారా విరేశం కి అవమానకరం జరిగింది ఈ సంఘటనకి సంబంధించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి విషయం మళ్ళీ పునరావతం కావద్దని ఈ సందర్భంగా తెలియజేస్తు ఎవరైతే అధికారి ఉన్నారో వారిపై చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు లేని యెడల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీనావత్ రాజేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి బండారు శివశంకర్ మాదిగ, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు రాజు నాయక్, జర్నలిస్ట్ ఫోరం నాయకులు బండారు జగదీశ్వర్ మాదిగ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కనుకుంట్ల రమేష్ కుమార్, డాకూరి ప్రకాష్, గందమల్ల మాతయ్య, దాసరి అశోక్, దర్గాయి దేవేందర్, పల్లార్ల సహదేవ్, అంజయ్య, బాలకృష్ణ, శంకర్, కోళ్ల జహంగీర్ మాదిగ పాల్గొన్నారు.